విలేకరులు కావలెను
TV6 NATINAL NEWS CHANNEL
కదిలించే వార్త తెలుగు దినపత్రికకు
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న
ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.
వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:
99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 163 పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 04 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.

# శ్రీశైలం దేవస్థానం మరో కీలక నిర్ణయం..

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు.

ఈ క్రమంలోనే మాల తీయడానికి శివస్వాములు కూడా పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.

దీంతో శివస్వాములకు మాత్రమే స్పర్శ దర్శనం కల్పిస్తూ ఆలయ చైర్మన్ నిర్ణయం తీసుకున్నారు.




నంద్యాల, డిసెంబరు3 : శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరుముడి కలిగిన మిగతా..2లో

# పల్నాడు జిల్లాలో 'స్క్రబ్ టైఫస్' కలకలం

పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలతో ఇద్దరు మృతి

నెలరోజుల వ్యవధిలో జర్వం, ఒంటినొప్పులతో ఆస్పత్రిలో చేరిక



అమరావత : రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో స్క్రబ్? టైఫస్? వ్యాధి హడలెత్తిస్తుంది. ఇప్పటికే విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మెట్టపల్లికి చెందిన ఓ మహిళ ఈ వ్యాధి లక్షణాలతో ప్రాణాలు కోల్పోయారు. మిగతా..2లో

# అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలన్న పవన్



2లో

★గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు

★ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్

★అంతర్గత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఉండాలని సూచన

అమరావతి : జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## వ్యవసాయ బలోపేతానికి పంచసూత్రాలు..

# గత పాలనను సరిదిద్దుతాం

## 'రైతన్నా.. మీ కోసం' సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం

- అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు ఉండవని వెల్లడి
- ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు



వివరాలు 2లో..

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, రైతు ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం 'పంచసూత్రాల'ను అమలు చేస్తున్నామని, ప్రతి రైతు వీటిని ఆచరించి లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. 'రైతన్నా... మీ కోసం' సభలో ప్రసంగించిన ఆయన, గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. గత ఐదేళ్లలో జరిగిన భూ అవకతవకలను,

## రాజధానిలో 30 శాతం

# గ్రీనరీకి ప్రాధాన్యం

## మంత్రి నారాయణ

★గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్?కు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన


★రైతు సమస్యలు ఒక్కొటిగా పరిష్కరిస్తామన్నారు



అమరావతి : రాజధాని అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. 30 శాతం గ్రీనరీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. 133.3 కి.మీ. పరిధిలో ప్లానిటేషన్ ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడారు. ఇందుకు అనుగుణంగా వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధి చేపడుతున్నామని వివరించారు. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండల్లో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్?కు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు. వచ్చే జనవరి నెలాఖరుకల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మిగతా..2లో

## ఆరావళి కొండలపై

# కేంద్రం చర్యలు



2లో

★ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా చర్యలు

★కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన సోనియా గాంధీ

ఢిల్లి : ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కాంగ్రెస్ అగ్రనేత

## రెడ్ కార్పెట్‌పై

# చాయ్‌వాలాగా మోదీ!

## కాంగ్రెస్ ఏఐ వీడియోపై రాజకీయ దుమారం




వివరాలు 2లో..

వివాదాస్పద వీడియో షేర్ చేసిన కాంగ్రెస్

ఢిల్లి: పార్లమెంట్ శీతాకాల సమావేశాల వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ పెట్టిన ఓ వీడియో రాజకీయ దుమారం రేపుతోంది. ప్రధాని మోదీ చాయ్ వాలా అంటూ

## మోదీ ప్రభుత్వం బహుజనులకు

# బహిరంగంగానే ద్రోహం చేస్తుంది



- పార్లమెంట్‌లో చర్చ, ప్రజల అభిప్రాయం లేకుండానే కులగణన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారని విమర్శ
- కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశంలోని బహుజనులకు బహిరంగంగానే ద్రోహం చేస్తున్నారు."

ఢిల్లి : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలోని బహుజనులను బహిరం గంగానే ద్రోహం చేస్తుందని కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక నిర్దిష్ట ఫ్రేమ్?వర్క్?, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్‌లో చర్చ, ప్రజల అభిప్రాయం లేకుండానే కులగణన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారని విమ ర్శించారు. "జనగణనపై పార్లమెంట్?లో కేంద్ర ప్రభుత్వాన్ని మిగతా..2లో

## కేటీఆర్ ఇక్కడ రాజకీయం చెయ్..

## రేవంత్ రెడ్డి సహా మేం సిద్ధం




2లో

★రాహుల్ గాంధీని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక

★రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్న జగ్గారెడ్డి

★కేసీఆర్ కుటుంబం ఉద్యమం సమయంలో రాజకీయం చేసిందని విమర్శ

## కిరికిరిగాళ్లను పక్కన పెట్టండి.. సర్పంచ్

# ఎన్నికలపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

ఏకగ్రీవం చేసుకోవాలని లేదా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మెలిసి పని చేసే వారినే సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని

కిరికిరి సర్పంచ్ లు వస్తే ఐదేళ్ల కాలం వృథా అవుతుందన్నారు.

కేంద్రంతో కొట్లాడైనా అత్యధిక నిధులు గ్రామాలకు వచ్చే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు.

రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని అదే మన ప్రభుత్వం పదేళ్ల కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టి చూపించబోతున్నామని చెప్పారు.



హైదరాబాద్ : పదేళ్లు రాజకీయాలు పక్కన పెట్టి గ్రామాల్లో అందరూ ఏకమై సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని లేదా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మెలిసి పని చేసే వారినే సర్పంచ్?లుగా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మద్యానికి ఆశపడో కాళ్లలో కట్టెలు పెట్టేవారిని ఎన్నుకుంటే అది వారికి రాజకీయంగా పనికి వస్తుందేమో కానీ మీ గ్రామాభివృద్ధికి నిధులు రావన్నారు. కేంద్రంతో కొట్లాడైనా అత్యధిక నిధులు గ్రామాలకు వచ్చే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. మిగతా..2లో

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి

# క్షమాపణలు చెప్పాలి

❖హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ

❖రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని వ్యాఖ్య

❖హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తుంచుకోండని హితవు

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయని అన్నారు. గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని



అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రామికవేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## వ్యవసాయ బలోపేతానికి పంచసూత్రాలు..
# గత పాలనను సరిదిద్దుతాం

ల్యాండ్ గోల్మాల్‌ను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించానని చంద్రబాబు తెలిపారు. తమకు నచ్చిన భూములు ఇవ్వని వారిని 22-ఏ జాబితాలో పెట్టి వేధించారని, వాటన్నింటినీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు. నాటి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి కూటమి ఏర్పడిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, దీపం-2.0 కింద మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలను వివరించారు. సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై ఒక్క గుంత కూడా లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయమే రాష్ట్రానికి బలమని, పోలవరం పూర్తిచేసి, నదుల అనుసంధానం ద్వారా ప్రతి పొలానికి నీరందిస్తామని చెప్పారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు పంటల సరళిని మార్చుకోవాలని, అంతర పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీశైలం దేవస్థానం మరో కీలక నిర్ణయం..

శివస్వాములకు మాత్రమే ఉచిత స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాన్ని రద్దు చేసింది దేవస్థానం. శివస్వాములకు మాత్రమే విడతల వారీగా స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇచ్చింది. ఆన్‌లైన్ ద్వారా భక్తులు భారీగా స్పర్శదర్శనం కోసం నమోదు చేసుకుంటున్నారు. భక్తులు భారీగా తరలివస్తుండటం, మరోవైపు శివస్వాములు కూడా మాల తీయడానికి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి రావడంతో స్పర్శ దర్శనానికి సమయం పడుతోంది. ఈ క్రమంలోనే ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే స్పర్శ దర్శనం కల్పించాలని దేవస్థానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, సాధారణ భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శనం కోసం కంపార్టుమెట్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారాలు, తాగునీరు, తదితర వసతులను ఎప్పటికప్పుడు కల్పిస్తున్నారు. ఈ మేరకు ఆలయ అధికారులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు.. వీఐపీలు కూడా పరమేశ్వరుడి దర్శనానికి వస్తోండటంతో పోలీసులు కూడా ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు.

# ఆరావళి కొండలపై కేంద్రం చర్యలు

సోనియా గాంధీ మండిపడ్డారు. ఇది డెత్? వారెంటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని ఆరోపించారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భారత్? పర్యావరణంపై హిందీలో రాసిన ఓ వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు. "గుజరాత్? నుంచి రాజస్థాన్? మీదుగా హరియాణా వరకు విస్తరించిన ఆరావళి శ్రేణి భారత భౌగోళిక స్వరూపం, చరిత్రలో కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే అక్రమ మైనింగ్‌తో నాశనం అవుతున్న ఈ కొండలకు మోదీ ప్రభుత్వం దాదాపు డెత్? వారెంట్ ఇచ్చింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్?కు అనుమతించింది. ఇది ఆరావళి శ్రేణిలోని 90 శాతం భాగాన్ని నాశనం చేయడానికి మాఫియాకు బహిరంగంగా ఆహ్వానించినట్లే. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై కొనసాగుతున్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇది వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలి"

**-సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

### చట్టాలను బలహీనరిచే కేంద్రం

ఆరావళి పర్వతాలు థార్? ఎడారి విస్తరణను అరికట్టాయని సోనియా గాంధీ వ్యాసంలో వివరించారు. 'రాజస్థాన్?లోని చిత్తోర్?గఢ్, రణథంబోర్? వంటి కోటలకు రక్షణగా నిలిచాయి. ఉత్తర-పశ్చిమ భారతీయ సమాజాల ఆధ్యాత్మిక పునాదిగా ఉన్నాయి. అక్రమ మైనింగ్ ద్వారా ఇప్పటికే నాశనమైన ఈ కొండలపై మోదీ ప్రభుత్వం ఇప్పుడు డెత్? వారెంట్?పై సంతకం చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆరావళి చివరి భాగంలో ఉన్న దిల్లీ మరోసారి గాలి కాలుష్యాన్ని ఎదుర్కొంటుంది. దుమ్ము, పొగ, కాలుష్య కణాలు కోట్లాది మంది ప్రజలను నెమ్మదిగా చంపుతున్నాయి. పది నగరాల్లో సంవత్సరానికి 34,000 మరణాలు జరుగుతున్నాయని గణంకాలు చెబుతున్నాయి. అధికారంలోకి వచ్చినప్పడి నుంచి మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రకృతి వనరులను దోపిడీ అయ్యేలా మార్పులు చేయడం, చట్టాలను బలహీనపరచడం ఇవి ప్రభుత్వ ధోరణిగా మారాయి. పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలు అమలు చేసే సంస్థ కాదు. వాటిని బలహీనపరిచే కేంద్రంగా మారింది' అని సోనియా గాంధీ ఆరోపించారు. నవంబర్ 20న, మాజీ సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆరావళి పరిధిని మార్పును ఆమోదించింది. ఆరావళి పర్వతాల్లో మైనింగ్ కోసం చేసిన సిఫారుసులను కూడా ఆమోదించింది. సుస్థిర మైనింగ్ కోసం నిర్వహణ ప్లాన్‌ను సిద్ధం చేయాలని పర్యావరణ మంత్రిత్వశాఖను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ ప్రణాళిక పూర్తయ్యే వరకు కొత్త మైనింగ్ లీజులు మంజూరు చేయకూడదని పేర్కొంది. మైనింగ్‌కు అనుమతించేవి, పర్యావరణపరంగా సున్నితమైన, సంరక్షణకు కీలకమైన ప్రాంతాలు గుర్తించాలని, అలాగే మైనింగ్ అనంతరం పునరుద్ధరణ, పునరావస చర్యలను చేర్చాలని తెలిపింది. ప్రపంచంలోనే పురాతనమైన పర్వతశ్రేణుల్లో ఆరావళి ఒకటి. వాటిలో మితిమీరిన మానవ కార్యకలాపాలు, వనరుల దోపిడీ కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దానివల్ల పలు రాష్ట్రాలతో పాటు రాజధాని దిల్లీ ప్రాంతం సైతం భవిష్యత్తులో తీవ్ర వాతావరణ దుష్పరిణామాలతో ప్రమాదం పొంచి ఉందని ఎప్పటినుంచో ఆందోళనలు వినిపిస్తున్నాయి.

## అభివృద్ధిలో జనసేన శ్రేణులు
# భాగం కావాలన్న పవన్

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కాదని పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా తీసుకు వచ్చారని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

## కేటీఆర్ ఇక్కడ రాజకీయం చెయ్..
# రేవంత్ రెడ్డి సహా మేం సిద్ధం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణలో రాజకీయాలు చేసుకోవచ్చని, ఆయనను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అయితే, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని విమర్శిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందిందని ఆరోపించారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి, ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమని, కేసీఆర్ కుటుంబం ఉద్యమం జరుగుతున్నప్పుడే రాజకీయంగా ఎదిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువల్లేని రాజకీయాలు ఏమాత్రం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి మరోసారి ఇష్టానుసారంగా మాట్లాడవద్దని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని గుర్తు చేశారు. కేటీఆర్ తెలంగాణలో రాజకీయం చేసుకోవచ్చని, కానీ రాహుల్ గాంధీని విమర్శించవద్దని ఆయన తేల్చి చెప్పారు.

# రాజధానిలో 30 శాతం గ్రీనరీకి ప్రాధాన్యం: మంత్రి నారాయణ

మొదటి పేజి తరువాయి

సీజన్‌లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుందన్నారు. 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్‌లో గ్రీనరీ అభివృద్ధి జరుగుతోంది.

రాజధానిలో 30 శాతం గ్రీనరీకి ప్రాధాన్యం: మంత్రి నారాయణ

రైతు సమస్యలు ఒక్కొకటిగా పరిష్కారం జరుగుతున్నాయని చెప్పారు. 29 గ్రామాల పరిధిలో భూసమీకరణకు సహకరించని రైతుల్ని ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తామని తేల్చి చెప్పారు. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అమరావతిలో 30 శాతం గ్రీనరీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. 133.3 కి.మీ. పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించాం. వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధి చేపడుతున్నాం. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండల్లో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్‌కు ప్రణాళిక రూపకల్పన చేశాం. వచ్చే జనవరి నెలాఖరుకల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి




చేస్తాం. రైతు సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం జరుగుతోంది. 29 గ్రామాల పరిధిలో భూ సమీకరణకు రైతులకు ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం. - నారాయణ, మంత్రి

**అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ఆదేశాలు - అందుబాటులోకి 20,494 ఎకరాలు**

7 గ్రామాల పరిధిలో: ఇటీవలే రాజధానిలో రెండోవ విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ చేసేందుకు ఆదేశాలు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని 4 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయనున్నారు. అదే విధంగా గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో భూసమీకరణ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఏడు గ్రామాల్లో కలిపి పట్టాభూమి 16,562.52 ఎకరాలు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరణ చేయనున్నారు. ఈ భూసమీకరణ బాధ్యతను సీఆర్?డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు గ్రామాల పరిధిలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములను కలుపు కుంటే మొత్తం 20,494 ఎకరాల భూమి అందుబాటులోకి రానుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు సీఆర్?డీఏ కమిషనర్ తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## మోదీ ప్రభుత్వం బహుజనులకు
# బహిరంగంగానే ద్రోహం చేస్తుంది

మొదటి పేజి తరువాయి



ప్రశ్న అడిగితే వారి ఇచ్చిన సమాధానం షాకింగ్?గా ఉంది. దీనిపై ఒక నిర్దిష్ట ఫ్రేమ్‌వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్‌లో చర్చ, ప్రజల అభిప్రాయం సేకరించలేదు. కనీసం కులగణనను విజయ వంతంగా నిర్వహించిన రాష్ట్రాల నుంచి వివరాలు అడిగి తెలుసు కందామన్న ఆలోచన లేదు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశంలోని బహుజనులకు బహిరంగంగానే ద్రోహం చేస్తున్నారు." అని రాహుల్ గాంధీ అన్నారు. అంతకుముందు జనగణన వివరాలు, కాల వ్యవధి, ప్రశావళి సహా నిబంధనలు చెప్పాలంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్?సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. ముసాయిదా ప్రశ్నలు ప్రచురించి వీటిపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి సలహాలు అడిగే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా అని అడిగారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన కులగణన సర్వేల నుంచి సూచనలు తీసుకుంటారా అని చెప్పాలని కోరారు.

### రెండు దశల్లో జనగణన : కేంద్రం

ఈ క్రమంలోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం, దేశంలో జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 2026 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య మొదటి దశ, 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన జరుగుతుందని లోక్‌సభకు తెలిపింది. రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు, కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం ఇచ్చారు. జనగణన తొలిదశలో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్, రెండోదశలో జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సౌలభ్యానికి అనుగుణంగా 30 రోజుల వ్యవధిలోనే సెన్సెస్ ప్రక్రియ జరుగుతుందని నిత్యానంద్ రాయ్ చెప్పారు. జనాభా లెక్కలను 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 మధ్యలో సేకరిస్తారని వెల్లడించారు. అయితే లద్ధాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మంచుతో కప్పబడే ప్రాంతాల్లో మాత్రం జనగణన 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 1 మధ్య జరుగుతుందని నిత్యానంద్ తెలిపారు. రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయించిన విధంగా, కుల గణన కూడా ఈ జనాభా గణనలోనే జరుగుతుందని నిత్యానంద్ రాయ్? స్పష్టం చేశారు. ఇప్పుడు చేపట్టబోయే జనాభా లెక్కలను మొబైల్ యాప్‌ల ద్వారా డిజిటల్ రూపంలో సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జన గణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్లు నిత్యానంద్ రాయ్ చెప్పారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా 30కి పైగా ప్రశ్నలతో జన గణన ప్రశ్నల పత్రాన్ని రూపొందించినట్లు వివరించారు. మన దేశంలో జన గణనకు 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని గుర్తు చేశారు.


# పల్నాడు జిల్లాలో 'స్క్రబ్ టైఫస్' కలకలం

మొదటి పేజి తరువాయి

నెల్లూరు జిల్లాలో 4 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ లెక్కలు చెబుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు, కడప, మన్యం జిల్లాల్లోనూ కేసులు నమోదయ్యాయి. పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కీటకం లక్షణాలు కలకలం రేపుతున్నాయి. సత్తెనపల్లి నియోజకవర్గంలో స్క్రబ్ టైఫస్? లక్షణాలతో ఇద్దరు మృతి చెందగా మరో మహిళ ప్రస్తుతం చికిత్స పొందుతోంది. నెలరోజుల వ్యవధిలో జర్వం, ఒంటినొప్పులతో ఆస్పత్రిలో చేరి ఇద్దరు మృతి చెందడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే రాజుపాలెం మండలం కొత్తూరులో స్క్రబ్ టైఫస్ లక్షణాలతో సాలమ్మ (72) అనే వృద్ధురాలు ప్రస్తుతం చికిత్స పొందుతోంది. విద్యార్థిని మృతి : రాజుపాలెం మండలం ఆర్ఆర్ సెంటర్‌కు చెందిన నాగమ్మ (62), ముప్పాళ్ల మండలం రుద్రవరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జ్యోతి మృతి చెందారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థినికి చిన్న కీటకం కాటేసింది. తొలుత జ్వరం, ఒంటినొప్పులు వచ్చాయి. జీర్ణకోశ సమస్యలు తలెత్తాయి. సాధారణ జ్వరం, అనారోగ్య సమస్య అని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగా మారింది. జ్వరం ప్రబలిన వారం రోజుల తర్వాత కీటకం కాటేసిన జాడ గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నిర్వహించిన పరీక్షలో వెల్లడైంది. అప్పటికే నష్టం జరిగిపోయి ఇంటర్ విద్యార్థిని మృత్యువాత పడింది. నల్లిని పోలిన చిన్న కీటకం స్క్రబ్ టైఫస్. గత కొన్నేళ్లుగా జిల్లాలో తన ఉనికిని చాటుకుంటూనే ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా దీని బారినపడి ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అంటువ్యాధి కాదు : స్క్రబ్ టైఫస్ కాటుతో సోకే బ్యాక్టీరియా ప్రభావాన్ని గుర్తించేందుకు గుంటూరు సమగ్రాసుపత్రిలో ప్రయోగశాల ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. అనుమానిత లక్షణాలున్న వారి రక్త నమూనాలు పంపితే నిర్ధారణ పరీక్షలు చేస్తారన్నారు. ఇది మనుషుల నుంచి మనుషులకు వ్యాపించదని వివరించారు. నిర్ధారణ నుంచి చికిత్స వరకు జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ఔషధాలు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా స్క్రబ్ టైఫస్ దరిచేరకుండా చూసుకోవచ్చన్నారు.

### తీవ్రత పెరగక ముందే చికిత్స అందించండి - స్క్రబ్‌టైఫస్?పై సీఎం చంద్రబాబు సమీక్ష

సీఎం ఆదేశాలు : స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, తీవ్రత పెరగకముందే చికిత్స అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఈ కేసుల నమోదుపై వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌తో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సమీక్షించారు. ఇటీవల విజయనగరం జిల్లాలో ఈ వ్యాధి బారిన పడి రాజేశ్వరి అనే మహిళ మృతి చెందిన తరహా ఘటనలు మరెక్కడా జరగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. కీటకాలు కుట్టడం వల్ల చనిపోయే పరిస్థితి




రాకుండా చూడాలని ప్రమాదాన్ని ఎలా కట్టడి చేయాలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉండాలి : రాజేశ్వరిని చిగ్గర్‌మైట్ అనే కీటకం కుట్టిందని, ర్యాపిడ్ పరీక్షలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా తేలిందని సీఎంకు సౌరభ్‌గౌర్ వివరించారు. ఇది అంటువ్యాధి కాదని, ఈ కీటకం కుడితే శరీరంపై దద్దుర్లు, పుండ్లు ఏర్పడతాయని, అధిక జ్వరం, చలి, తీవ్ర తలనొప్పి, కండరాల నొప్పులు కనిపిస్తాయని తెలిపారు. సకాలంలో చికిత్స అందిస్తే ఎలాంటి ఇబ్బందీ ఉండదని వివరించారు. పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని కీటకాలు కుట్టిన వెంటనే వైద్యులను సంప్రదించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# రెడ్ కార్పెట్‌పై చాయ్‌వాలాగా మోదీ!

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ నాయకురాలు రాగిణి నాయక్ ఏఐ జనరేటెడ్ వీడియోను షేర్ చేశారు. ఇది ఎవరు క్రియేట్ చేశారంటూ క్యాప్షన్ ఇచ్చారు. వీడియోలో నీలం రంగు కోట్, నలుపు ప్యాంట్ ధరించిన ప్రధాని మోదీ ఓ చేతిలో టీ కెటిల్, మరో చేతిలో టీ కప్స్ పట్టుకుని చాయ్ రెడ్ కార్పెట్?పై అమ్ముతున్నట్లుగా ఉంది. ఎవరికైనా చాయ్ కావాలంటూ అంటూ అడుగుతున్నట్లు ఉంది. అయితే ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా, బీజేపీ తీవ్రంగా స్పందించింది. ప్రధాని వ్యక్తిత్వాన్ని అవమానించే ప్రయత్నమిదని, కాంగ్రెస్‌కు ఇది సరికాదని విమర్శించింది. బీజేపీ నాయకుడు షెహజాద్ పూనావాల్లా మాట్లాడుతూ, వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన కామ్‌దార్ ప్రధానమంత్రిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సహించలేకపోతుందని విమర్శించారు. మోదీ పేద కుటుంబంలో జన్మించి, ఓబీసీ వర్గానికి చెందారని, ఆయన చాయ్‌వాలా నేపథ్యాన్ని కాంగ్రెస్ పదేపదే ఎగతాళి చేస్తోందని విమర్శించారు. గతంలో కూడా కాంగ్రెస్ నాయకులు మోదీని, ఆయన తల్లిని అవమానించిన ఉదాహరణలను గుర్తుచేశారు. "రేణుకా చౌదరి పార్లమెంటును అవమానించిన తర్వాత, ఇప్పుడు




రాగిణి నాయక్ ప్రధాని మోదీ చాయ్‌వాలా నేపథ్యాన్ని ఎగతాళి చేసి దాడి చేసిన తర్వాత నామ్‌దార్ కాంగ్రెస్ ఓబీసీ కమ్యూనిటీకి చెందిన కామ్‌దార్ ప్రధానమంత్రిని సహించలేకపోయింది. ఆయన పేద నేపథ్యం నుంచి వచ్చారు. గతంలో కూడా వారు అతని చాయ్‌వాలా నేపథ్యాన్ని ఎగతాళి చేశారు. వారు 150 సార్లు దుర్వినియోగం చేస్తూ మాట్లాడారు. వారు బిహార్‌లో మోదీ తల్లిని దుర్వినియోగం చేశారు" అని ఎక్స్?లో రాసుకొచ్చారు.

### బీజేపీ- కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం!

కొద్ది నెలల క్రితం బిహార్‌లో జరిగిన కాంగ్రెస్ ఓటర్ అధికార్ యాత్ర సమయంలో, పార్టీ వేదికపైకి వచ్చిన ఓ వ్యక్తి మోదీ రీతిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనను పూనావాల్లా ప్రస్తావించారు. "ప్రజలు ఈ రకమైన అనుచిత వ్యాఖ్యలను ఎప్పటికీ క్షమించరు" అని ఆయన అన్నారు. అలా శీతాకాల సమావేశాలు కొనసాగుతుండగా, బీజేపీకాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం పెరుగుతోంది.

ఎంపీలను అవమానించేలా రేణుక వ్యాఖ్యలు

కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి పార్లమెంటుకు మంగళవారం తన పెంపుడు కుక్కను తీసుకురావడంపై వచ్చిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంపై కూడా బీజేపీ తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఆమె మాట్లాడుతూ "ఇది చిన్న జంతువు. ఇది కరవదు. లోపల కూర్చున్న వారే కరుస్తారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఎంపీలను అవమానించేలా ఉన్నాయని బీజేపీ నేత సమ్బిత్ పాత్రా తెలిపారు. రాహుల్ గాంధీ స్పందన కూడా వివాదాస్పదమైందని సమ్బిత్ పాత్రా అన్నారు. రేణుకా చౌదరి వీడియోపై రాహుల్ స్పందిస్తూ కుక్క ఇక్కడికి వచ్చిందా? లోపలికి అనుమతే ఉంది కదా అని చెప్పారని, ఈ వ్యాఖ్యలు పార్లమెంటు సభ్యులందర్నీ అవమానించేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఇంటికి వెళ్లి తన వ్యాఖ్యలను మరోసారి పరిశీలించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ఎంపీ రేణుకా చౌదరి చేసిన విమర్శలు కూడా చర్చనీయాంశమయ్యాయి. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై జరిగిన చర్చలో రిజిజు ప్రతిపక్షం పార్లమెంటును అడ్డుకుంటోందని వ్యాఖ్యానించగా, రేణుకా చౌదరి పనికిరారు అంటూ మండిపడ్డారు.

# కిరికిరిగాళ్లను పక్కన పెట్టండి.. సర్పంచ్ ఎన్నికలపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

కిరికిరి సర్పంచ్ లు వస్తే ఐదేళ్ల కాలం వృథా అవుతుందన్నారు. అలాంటి వారిని ఎన్నుకోవద్దని సూచించారు. ఇవాళ హుస్నాబాద్ నియోజకవర్గంలో రూ.262 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని అదే మన ప్రభుత్వం పదేళ్ల కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టి చూపించబోతున్నామని చెప్పారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, సారె పేరుతో ఇందిరమ్మ చీరలు, 200 యూనిట్ల విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయంటే మంచి ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టే జరిగాయని, మంచి ప్రభుత్వం ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో అలాగే ఓ మంచి వ్యక్తి గ్రామ సర్పంచ్ గా ఉంటే ఆ గ్రామం అలా అభివృద్ధి చెందుతుందన్నారు.

**బీజాపూర్ ఎన్కౌంటర్.. 1**

**5 కు చేరిన మృతుల సంఖ్య**

### త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు:

రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. హుస్నాబాద్ ప్రజల అభిమానం మరువలేనిదని ఈ ప్రాంతం నుంచే బహుజనులుదుండు కట్టి ఉద్యమించారని చెప్పారు. 2001లో ఈ ప్రాంతం నుంచే ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని 2004లో కరీంనగర్ గడ్డ నుంచే సోనియా గాంధీ తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చి 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. 2023 డిసెంబర్ 3న పదేళ్ల పాలనకు చరమగీతం పాడారు. శ్రీకాంతాచారి బలిదానం జరిగింది కూడా ఇదే రోజు అన్నారు.

### కన్నీళ్లు కాదు ఆనందభాష్పాలు

త్వరలోనే గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం:

గత పాలకులకు గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలే నియోజకవర్గాలుగా కనిపించాయని వీటికి మాత్రమే నిధులు వరదలై పారాయని సీఎం విమర్శించారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్ని పూర్తయ్యాయాయి కానీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదన్నారు. త్వరలోనే గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్?ను నిర్లక్ష్యం చేయబోమన్నారు.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



# సంపాదకీయం

## మోదీ సలహా విపక్షాలు పాటిస్తాయా

'ఇక్కడ శీతాకాలానిదే విజయం. అధికార సోపానాల మంచు సామ్రాజ్యాలకోసం పోటీపడాలంటే ఇక్కడ రక్తం చల్లపడాలి..' అని ఒక కవి రాసినట్లు బిహార్ ఎన్నికల తర్వాత ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు చాలా స్తబ్దంగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో దేశ రాజధానిని, పొరుగు ప్రదేశాలను గజగజా వణికిస్తున్న చలి గాడ్పులు తీవ్రమవుతున్నాయి. మరోవైపు చలితో పోటీపడుతున్న వాయు కాలుష్యం మరింత దట్టమై ఊపిరితిత్తుల్లోకి దూసుకుపోయి శ్వాసించడాన్ని దుర్భరంగా మారుస్తోంది. కళ్ల ముందు పొగమంచు కమ్ముకుని ఉదయాలూ, సాయంత్రాలూ కారుమబ్బుల మధ్య ప్రయాణిస్తున్నట్టు అనిపించే వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఊపిరి పీల్చడానికి కష్టపడుతూనే కళ్లు మండుతున్నా ఢిల్లీ వాసులు తమ ప్రయాణాలు సాగిస్తున్నారు. 'కాలుష్య నివారణకు మీరేం చేస్తున్నారో చెప్పండి..' అని సుప్రీంకోర్టు కేంద్రంపై మరోసారి మండిపడింది! చాలా మంది మనుషుల మాదిరే సుప్రీంకోర్టుకూ జ్ఞాపకశక్తి తక్కువేనేమో? గత ఏడాది సరిగ్గా ఇవే రోజుల్లో వాయు కాలుష్యం నివారణ విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు గట్టిగా నిలదీసింది. న్యాయమూర్తులు మారుతున్నారు కాని ప్రజలకు న్యాయం మాత్రం గగన కుసుమంగా మారింది సుమా! ఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాలూ ప్రభుత్వ, ప్రతిపక్షాల తీరుతెన్నుల్లో మార్పేమీ లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది శీతాకాల సమావేశాల్లో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాల సమయం దాదాపు పూర్తిగా స్తంభించిపోయింది. మణిపూర్‌లో అల్లర్లు తదితర అంశాలపై చర్చకు అనుమతించలేదంటూ అప్పటి రాజ్యసభ ఛైర్మన్ దన్‌ఖడ్‌ను తొలగించేందుకు ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని సైతం ప్రవేశపెట్టాయి. ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని అధికార పక్షం తిరస్కరించింది. అయితే ఆ తర్వాతి రోజుల్లో అదే ఛైర్మన్‌పై ప్రభుత్వమే విశ్వాసాన్ని కోల్పోయి ఆయనను ఇంటికి పంపిస్తుందని కానీ, ఈ ఏడాది శీతాకాల సమావేశాలు కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతాయని కాని నాడు ఎవరూ ఊహించలేదు. గత ఏడాది హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత సమధికోత్సాహంతో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షాలను పూచికపుల్లల్లా పరిగణించింది. ఈ ఏడాది కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విజయం తర్వాత జరుగుతున్న ఈ శీతాకాల సమావేశాల్లో పాలకపక్షం సహజంగానే విజయోత్సాహంతో ఉన్నది. మరి మరింత బలహీనపడిన ప్రతిపక్షాలను బీజేపీ లెక్కచేస్తుందని మాత్రం ఎవరనుకుంటారు? ఎన్నికల్లో విజయాలు, చట్టసభల్లో సంఖ్యాబలం మాత్రమే ఒక పార్టీ జయాపజయాలకు కొలమానం కదా. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాల తొలిరోజే విపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'బిహార్ ఎన్నికలకు ముందు దేశంలో తమకు అనుకూల వాతావరణాన్ని సృష్టించుకునేందుకు ప్రతిపక్షాలు వర్షాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకున్నాయని, ఇప్పుడు ఓటమి తర్వాత తమ నిరాశా నిస్పృహలను వ్యక్తం చేసేందుకు శీతాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకుంటున్నాయని' ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని, వైఖరిని మార్చుకోవాలని, కావాలంటే తాను అవి తమ పనితీరు మెరుగుపరుచుకునేందుకు వాటికి సలహాలు ఇస్తానని కూడా ఆయన అన్నారు. డ్రామాలు, నినాదాలకు పార్లమెంటు వెలుపల అనేక వేదికలు ఉన్నాయని, పార్లమెంట్ను ఎట్టి పరిస్థితులలోను వాటికి వేదికగా చేసుకోకూడదని ఆయన హితవు చెప్పారు. నిజానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో ఇంటా బయటా అనేక ఒత్తిళ్లను ఎదుర్కొన్న మోదీ సర్కార్‌ను గత వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలు నిర్దాక్షిణ్యంగా నిలదీశాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కూడా అవి గందరగోళం సృష్టించాయి. ప్రతిరోజూ పార్లమెంట్ ఆవరణలోనూ, ఉభయ సభల్లోనూ ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేయడం ద్వారా మోదీ సర్కార్‌ను ఆత్మరక్షణలో పడవేసినట్లు ప్రతిపక్షాలు భావించాయి. కేవలం ఆపరేషన్ సిందూర్‌పై మాత్రమే రెండున్నర రోజులు చర్చించిన ఆ సమావేశాలు అంతకు మించి ఒక్క రోజు కూడా సాగకపోయినప్పటికీ ప్రభుత్వం ఉభయ సభల్లోనూ 15 ముఖ్యమైన బిల్లులను గందరగోళం మధ్యే ఆమోదించుకోగలిగింది. వర్షాకాల సమావేశాల తర్వాత జరిగిన బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు విజయం సాధించలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమే. ఆపరేషన్ సిందూర్‌ను ఆకస్మికంగా నిలిపివేయడంపై విపక్షాల విమర్శలను బిహార్ ప్రజలు పట్టించుకోలేదా? పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టారని తీవ్ర రభస చేసిన విపక్షాలను ఓటర్లు ఎందుకు విస్మరించారు? పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలు ప్రజలపై ప్రభావం చూపించడం లేదా? పార్లమెంట్ లోపలే కాదు, బయట కూడా 'సర్'పై విపక్షాలు నిరసన యాత్రలు, సభలు నిర్వహించాయి. అయినా ఎన్నికల ఫలితాలు మాత్రం వారు ఊహించని విధంగా వచ్చాయి.

# రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి నీటి బొట్టు విలువైనదే.**

**డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేసుకోండి**

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**

**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.**

**ప్రతి ఎకరాకు నీరు అందించేలా**

**ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు**

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

నల్లమాడ, **కదిలించే వార్త డిసెంబర్ 03:** రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతన్నలకు అన్ని విధాల ప్రభుత్వం చేయూతను అందిస్తోందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి నియోజవర్గంలోని నల్లమాడ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో.. బుధవారం ప్రభుత్వం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టి పంచ సూత్రాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకొని బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. ముఖ్యంగా



ప్రభుత్వం రాయితీతో అందించే డ్రిప్పు స్ప్రింకర్లు తో బిందు సేద్యాన్ని అలవాటు చేసుకుని సేంద్రీయ పద్ధతుల్లో కాలానికి తగిన డిమాండు ఉన్న పంటలు సాగు చేసుకోవాలని కోరారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తూ సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సత్యసాయి జిల్లాలో పీఎం ధన ధ్యాన కృషి యోజన పథకాన్ని తీసుకొచ్చి ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పంట సాగు రైతులకు మేలైన దిగుబడులు సాధించే విధంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన సాంకేతిక విధానాన్ని అలవాటు చేసుకోవాలని అధిక పంట దిగుబడి సాధించేలా రైతులు ముందుకు రావాలని కోరారు. 2029 నాటికి రాష్ట్రంలో 15% జిడిపి అభివృద్ధి సాధించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్నారని అందుకు తగిన విధంగా నీటి యాజమాన్య పద్ధతులు నీటి కుంటలు చెరువులు రిపేరి ,చెక్ డాములు నిర్మాణ చేపట్టుకోవాలని సూచించారు. సత్య సాయి జిల్లాలో రైతులు చిక్కుడు మల్బరీ బొప్పాయి



పూల సాగు కాయగూరల పెంపకం ఎక్కువగా చేపట్టాలని కోరారు. అంతేకాకుండా పంటల్లో అంతర్ పంటలు కూరగాయల సాగు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అధిక ఆదా యాన్ని పొందవచ్చని తెలిపారు. సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏటా 20,000 మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడుదలగా 46 లక్షల 85 వేల మంది రైతులకు 6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. సత్య సాయి జిల్లాలో 2 లక్షల 65 వేల మంది రైతులకు రూ.178.76 కోట్లు రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 44,348 రైతులకు రూ.62.87 కోట్లు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు.నల్లమాడ మండలంలోనే 16652 మంది రైతులకు రూ.11కోట్ల 66 లక్షలు రైతు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసినట్లు వెల్లడించారు.మనది వ్యవసాయాధారిత దేశమని సుమారు 60 శాతం మంది రైతులు వీటిపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ వంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. నేడు రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించడానికి రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న ఉద్దేశ్యంతో రైతున్నా మీ కోసం కార్యక్రమం ద్వారా పంచ సూత్రాల కార్యక్రమాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇందులో నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు , అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ , ప్రభుత్వం నుంచి మద్దతు వంటి వాటిపై ప్రభుత్వం దృశ్య సాధించి దేశానికి రైతే రాజు చేయాలనే సంకల్పం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100% సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింకర్లు ఇతర రైతాంగానికి 90% రైతుతో అందిస్తోందన్నారు. సబ్సిడీపై మేలైన వంగడాలు ఎరువులు అందించి రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేలా మెరుగైన సాగునీటి విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం హంద్రీనీవా వంటి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయంలో రైతుకు పంట ఖర్చులు తగ్గించే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి మండలానికి ఒక డ్రోన్ సౌకర్యం తో పంటలకు మందు పిచికారి ఎరువులు వేసే పద్ధతిని తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా రైతులు సీజనకు తగ్గట్టుగా పంటల సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. అధిక లాభాలు వస్తున్న మల్బరీ పూల సాగు పండ్ల తోటలు వాణిజ్య పంటలు సాగు చేసుకోవాలని రైతాంగాన్ని కోరారు. నల్లమాడ మండలం చెరువు వాండ్లపల్లికి చెందిన మహిళా రైతు వనజ ఎకరా మల్బరీ సాగు ద్వారా 23 రోజుల్లో లక్ష 40వేలు ఆదాయాన్ని పొంది ఇందులో రూ. 20వేలు ఖర్చులకు పోను మిగతా రూ.1,20,000 ఆదాయాన్ని సాధించినట్లు ఈ సందర్భంగా మహిళా రైతు ఈ సమావేశంలో చెప్పిన విషయాన్ని మిగతా రైతులు ఆచరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. రైతులు ఒకే పంటను సాగుచేసి నష్టపోద్దని డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేసి చీడలు రాకుండా ఇందులో పంట దిగుబడి లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారుల సూచనలను పాటించాలని కోరారు. అదేవిధంగా ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేసుకోవాలని పంట నష్టపోతే భీమా పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం కార్యక్రమంలో రైతుల సమస్యల పై అద్భుతంగా మాట్లాడిన దొన్నికోటకు చెందిన రైతు కేశవరెడ్డి , మహిళ రైతు వనజ ను కలెక్టర్ శ్యాంప్రసాద్ మరియు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ భారతి , సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, పశుసంవర్ధక అధికారి శుబదాస్, ఉద్యానవనధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి అధికారి సుదర్శన్, తహసిల్దార్ మనోజ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల నాయకులు శివశంకర్, నర్సింహులు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చేపట్టిన చిన్న, మధ్యతరహా నీటి ప్రాజెక్టులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లాలో భూగర్భ జలాలు పెరిగేందుకు ఇరిగేషన్, భూగర్భజల శాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్**

పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 03 :** జిల్లాలో చేపట్టిన చిన్న, మధ్యతరహా నీటి ప్రాజెక్టులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చిన్న నీటిపారుదల మరియు హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో... చిన్న నీటిపారుదల మరియు హెచ్ఎంఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో పిపిటి ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యంత వర్షాభావం ఎదుర్కొంటున్న శ్రీ సత్య సాయి జిల్లాలో చేపట్టిన నీటి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవడం ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నీటి ప్రాజెక్టుల పనులను త్వరితగతిని పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ మేరకు జిల్లాలో చిన్న మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు, ప్రస్తుతం ఎన్ని నీటి ట్యాంకులలో నీరు ఉంది, భవిష్యత్తులో ఇంకను ఎన్ని ట్యాంకులలో నీరు నింపాల్సి ఉంది, ఎన్ని పనులు చేపట్టారు, హెచ్ఎంఎస్ ద్వారా ఇప్పటివరకు ఎన్ని చెరువులకు నీరు ఇచ్చారు ఎంత నీరు వచ్చింది, చేపట్టిన పనులు ప్రగతి తదితరాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న 1186 చిన్న నీటి ట్యాంకులలో ఎన్ని ట్యాంకులలో ఎన్ని టీఎంసీల నీరు ఉంది, ఇంకెన్ని చెరువులలో నీరు



నింపాల్సి ఉందని కలెక్టర్ ప్రశ్నించగా.. చిన్న నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ.. 1186 చిన్న నీటి చెరువుల సామర్థ్యం 15.32 టీఎంసీలని, ఇందులో 680 చెరువులలో మొత్తంగా 5.702 టీఎంసీల నీరు ఉందని వివరించారు. ఇందులో వంద శాతం 160 చెరువులు, 75 శాతం 62, 50 శాతం 160, 25 శాతం 298 చెరువులలో నీరు ఉందన్నారు. భవిష్యత్తులో మిగిలిన 506 చెరువులలో నీటిని నింపడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి ముదిగుబ్బ మండలంలోని యోగివేమన ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యం మేరకు 0.8 టీఎంసీ నీరు ఉందని, రామగిరి మండలం అప్పర్ పెన్నార్ ప్రాజెక్టులో 0.01 టీఎంసీ నీరు ఉన్నట్లు వివరించారు. రూ.3.39 కోట్ల ఖర్చుతో 198 చెరువులకు సంబంధించిన పనులు చేపట్టగా, ఇందులో 85 పనులను నీటి సంఘాల సంస్థలకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. చేపట్టిన 198 పనులలో 31 పూర్తి చేశారని, ఏడు ప్రగతిలో ఉన్నాయన్నారు, మిగిలినవి టెండర్ దశలో ఉన్నట్లు వివరించారు. అలాగే ప్రధానమంత్రి కృషి సంచాయ యోజన కింద మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్నిర్మాణం కొరకు కేంద్రం 60 శాతం, 40 శాతం రాష్ట్రం వాటా నిధులతో అవసరమైన పనులు చేపట్టుటకు సమగ్ర ప్రతిపాదనలను తయారు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా 239 చెరువులు కుంటల మరమ్మత్తులలో భాగంగా రూ.209.40 కోట్లతో సమగ్ర ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు కూడా వివరించారు. సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ రాజస్వరూప్ కుమార్ మాట్లాడుతూ.. హెచ్ఎంఎస్ఎస్ ద్వారా 183 చెరువులకు గాను 5.08 టీఎంసీ నీరు అవసరం అవుతుందని, ఇప్పటివరకు 60 చెరువులలో 3.10 టీఎంసీ నీరు నింపినట్లు పేర్కొన్నారు. త్వరలో 31 ట్యాంకులకు 2.2 టీఎంసీ నీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే 86 ట్యాంకులు నింపడానికి అవసరమైన 3 టీఎంసీల నీరు ఇవ్వడానికి కూడా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ నిమిత్తం చేపట్టిన పనుల ప్రగతిపై కలెక్టర్కు వివరించి, ప్రతిపాదనలు సమర్పించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో భూగర్భ జలాలు పెరిగేందుకు ఇరిగేషన్ మరియు భూగర్భజల శాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలని, చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈలు మురళి శ్రీనివాసులు, డీఈలు ప్రసాదరావు, రెడ్డప్ప, మైనర్ ఇరిగేషన్ డిఈ గంగాద్రి, సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి

**1వ రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయానికి రూ.3.60 కోట్లు మంజూరు**

**ఎమ్మెల్యేకు లేఖ పంపిన దేవాదాయశాఖ మంత్రి ఆనం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయశాఖ మంత్రి ఆనంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 03 :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి ఫలించింది. నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.3.60కోట్ల దేవాదాయశాఖ మంజూరు చేసింది. ఈమేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు లేఖ పంపారు. జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత కల్గిన ఈ ఆలయం పునర్నిర్మాణం చేపట్టాలని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. పురాతనమైన ఈ ఆలయానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ పునర్నిర్మాణం చేయాలన్న కోరిక భక్తుల్లో కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దేవదాయ శాఖ దృష్టికి ఈ అంశాన్ని పలుసార్లు తీసుకెళ్లారు. గత అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఆలయానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి.. ఆలయానికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వ నిబంధన ప్రకారం రూ.3.60కోట్లు మంజూరు చేశారు. మిగిలిన 20శాతం నిధులు విరాళాల ద్వారా ప్రజలు అందించాలని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటికి లేఖ కూడా పంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల అభిప్రాయాలను గౌరవించి.. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని.. జిల్లాలోనే ఈ ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## మీ భద్రతే - మా లక్ష్యం

అనంతపురం **కదిలించే వార్త డిసెంబర్ 03 :** అనంతపురం శారద నగర్ లో ఉన్న ఏపీఎస్పీడీసీఎల్ ఆఫీస్ ప్రాంగణంలో వినియోగదారులకు మరియు రైతులకు విద్యుత్ ప్రమాదాలు - నివారణ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో " విద్యుత్ - రక్షక్ " అను నూతన వాహనమును ప్రారంభించిన గౌరవ రాష్ట్ర ఆర్థిక %ఽ% ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక



అనంతపురం **కదిలించే వార్త డిసెంబర్ 03 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం మధ్యాహ్నం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంపై సమీక్ష కోసం విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక %ఽ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి పూల మొక్క అందజేసి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



అనంతపురం **కదిలించే వార్త డిసెంబర్ 03 :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని వైయస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారు, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా వికలాంగులతో కలిసి వారు కేక్ కటింగ్ చేశారు.

## కపిలతీర్థం కొండపై కార్తీక దీపోత్సవం

## గాండ్ల రాష్ట్ర నాయకుడు జగన్నాథం





తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 03 :** తిరుపతి డిసెంబర్ 3 ప్రతి ఏటా కార్తీక్ పౌర్ణమి సందర్భంగా కపిల్ అయితే అర్థం కొండ పై భాగమున కార్తీక కార్తీకదీపంను గాండ్ల కులస్తులు అందరూకలసి కుల పెద్దలు టిడిపి బీసీ నాయకులు గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాదం అఖిల గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ స్థానిక గాండ్లమెట్టకు చెందిన కుల పెద్దలు శేఖర్, ప్రసాద్, బండారు శ్రీనివాసులు, దాము, రాజేంద్రప్రసాద్, జయకుమార్ పార్థు, సాయి, తేజశ్రీ వారి కుటుంబ సభ్యులు దీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా జగన్నాధం మాట్లాడుతూ తమిళ కార్తీక మాసం చివరి రోజైన పౌర్ణమి రోజున తమిళనాడులోని తిరువన్నమలైలో కార్తీకదీపం ను ఇదే సమయమున ఆ కొండపైన వెలిగించడం తిరుపతి కపిల్ తీర్థం కొండపైన అదే సమయంలో వెలిగించడం గాండ్ల కులస్తుల తరతరాల ఆనవాయితీగా వస్తున్న హిందూ సంప్రదాయంను ఇప్పటికీ కొనసాగిస్తూ ఉన్నామని తెలిపారు. అనాదిగా ఆలయాలకు నూనె తీసుకెళ్లి ఇవ్వడం అక్కడ దీపాలు వెలిగించడం అనాదిగా కులస్తులు చేస్తున్నారని కొండపై భాగము కపిల్ తీర్థం లో వస్తున్న నీరు ఆ పైనుంచి వచ్చేది అక్కడ దారి లేక అనేక ఇబ్బందులు పడుతూ చెట్టుకు పోతాడును కట్టి పోలీసు వారి సహాయంతో అవతలికి చేరుకుంటున్నారు దేవస్థానం అధికారులు గుర్తించి కపిలే తీర్థం కొండపై దీపం పెట్టే స్థలం వద్దకు దారిని ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా కపిల తీర్థం కొండపైన ఓం నమశ్శివాయ ." ఓం నమశ్శివాయ " ఓం నమశ్శివాయ నామ స్మరణలతో భక్తిశ్రద్ధలతో దీపారాధన చేసి నైవేద్యాన్ని పెట్టి అనంతరం అందరికీ మంచి తిరుగు ప్రయాణమయ్యారు ఈ కార్యక్రమంలో గాండ్ల కుల పెద్దల కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు

# అయ్యప్ప దీక్ష యాత్ర సుఖమయం కావాలి

## ఇరుముడి కార్యక్రమంలో టిడిపి నేతలు



సింహాద్రిపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** టిడిపి యువ నాయకుడు సాయి తండ్రి అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొని అయ్యప్ప దీక్షా యాత్ర సుఖమయం కావాలని సంఘీభావం తెలియజేశారు. బుధవారం ఉదయం స్థానిక కోతి సమాధి వద్ద గల అయ్యప్ప ఆలయంలో మండల కాలం దీక్షను పూర్తిచేసుకుని శబరిమల యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా గురు స్వామి ఆశీస్సులతో ఇరుముడి కట్టుకొని అయ్యప్ప కొండకు వెళ్లే శుభ సమయంలో టిడిపి నేత తుగుట్ల మధుసూదన్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, విశ్వనాథరెడ్డి ముబ్బుచింతలపల్లి నారాయణరెడ్డి, మరియు ఇతర కార్యకర్తలు పాల్గొని అయ్యప్ప దీక్షకు సంఘీభావం తెలిపారు.

# వైయస్ కుటుంబం దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

## వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** పులివెందుల ప్రాంతానికి వైఎస్ కుటుంబం ఎనలేని సేవలు అందించి ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాకరాపుంలోని విజేత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో మానసిక దివ్యాంగులపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకొనేందుకు విజేత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలను ఏర్పాటు చేసి ఉచితంగా సేవలందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. వైఎస్ భారతీరెడ్డి ఇంతగొప్ప మనస్సున్న మనిషిగా కొనియాడారు. ఇక్కడి వచ్చాక ఆమె మీద ఉన్న గౌరవం మరింత పెరిగిందన్నారు. ఆమె గురించి మాట్లాడే వారు ఒక్కసారి ఇక్కడి వచ్చి ఆమె గురించి తెలుసుకుంటే తెలుస్తుందన్నారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు, వారిపై తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయం అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# వైకాపా కార్యకర్తకు ప్రముఖుల పరామర్శ



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** వైకాపా కార్యకర్త రవిని వైకాపా ప్రముఖులు బుధవారం ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. పులివెందుల నగిరిగుట్టకు చెందిన వైకాపా కార్యకర్త రవి ఇటీవల అనారోగ్య కారణాలతో శస్త్ర చికిత్సల అనంతరం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా విషయం తెలుసుకున్న మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, పద్మనాభ రెడ్డి మరియు నాగేష్ తదితరులు రవి నివాసానికి వెళ్లి పరామర్శించి అధైర్య పడవద్దని అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

# సైబర్ నేరాలపై అవగాహనం

# యువతలో చైతన్యం పెంపొందాలి:

## సిఐ సంతోష్



ఆత్మకూర్:కదిలించే వార్త/ డిసెంబర్ 03 : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ సంతోష్ సూచించారు. స్థానికంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో యువకులు పోలీసులు చెప్పిన ప్రతీ విషయాన్ని ఆసక్తిగా విన్నారు. అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, లింకులు నమ్మకూడదని ఆయన హితవు పలికారు. సైబర్ నేరగాళ్లు ఎలాంటి ప్రయత్నం చేసిన వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, ఒక్క సమాచారం కూడా దాచకూడదని తెలిపారు.

## ఆత్మకూరు మండలం గ్రామాలలో

# నామినేషన్స్ మొత్తం 26




ఆత్మకూర్ **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** ఆత్మకూరు మండలం వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగింది. సర్పంచ్ పదవులకు చౌలపల్లి, హౌస్ బుజురు, కటాక్షపూర్, కొత్తగట్టు, నాగయ్యపల్లి, నీరుకుల్లా గ్రామాలలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డు సభ్యుల స్థానాలకు కూడా నామినేషన్లు గణనీయంగా వచ్చాయి. కామారం 5, కటాక్షపూర్ 7, కొత్తగట్టు 5, నీరుకుల్లా 2, నాగయ్యపల్లి 1, కలిపి మొత్తం 20 నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవులకు కలిపి ఈరోజు మొత్తం 26 నామినేషన్లు నమోదయ్యాయి. గ్రామాల్లో ఎన్నికల చర్చలు జోరుగా సాగుతుండగా, అభ్యర్థుల పరంగా ఉత్సాహం కనిపించింది.

## తెలంగాణ గవర్నర్ ను మర్యాద పూర్వకంగా

# కలిసిన టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు



తిరుమల **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారిని హైదరాబాద్ గవర్నర్ బంగ్లాలో బుధవారం మర్యాద పూర్వకంగా టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు కలిసారు. ఈ సందర్భంగా గౌరవనీయులు గవర్నర్ గారిని స్వామి వారి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలను టిటిడి ఛైర్మన్ అందించారు. టిటిడిలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు రుచికరంగా, నాణ్యంగా ఉన్నాయని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు భేషుగ్గా ఉన్నాయని గవర్నర్ అభినందించారు గౌరవనీయులు గవర్నర్ స్వరాష్ట్రమైన త్రిపురలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడును కోరారు. త్రిపురలో శ్రీవారి ఆలయానికి స్థలం కేటాయిస్తే ఆలయ నిర్మాణాన్ని టిటిడి చేపడుతుందని తెలిపారు

# ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ సంస్థల సేవలో తరిస్తున్న కూటమి ఎన్డీయే ప్రభుత్వం..

## నగర సమగ్రాభివృద్ధికి సిపిఐ ఉద్యమం..

## నగర కార్యవర్గ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర..




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి, కార్పొరేట్ సంస్థల సేవలో మునిగితేలుతూ ప్రభుత్వంగ సంస్థలను నిర్వీర్యం చేస్తు తెగనమ్ముతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నగర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశం కు హాజరైన గాలి చంద్ర మాట్లాడుతూ మోదీ 12 సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లోను విఫలం చెందారని కేవలం అదానీ, అంబానీలకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడంలో సఫలం అయ్యారన్నారు. దేశంలో 1శాతం ఉన్న బడాబాబుల చేతుల్లో 40శాతం సంపద ఉందని, 50శాతం ఉన్న ప్రజల వద్ద మాత్రం 3శాతం సంపద మాత్రమే ఉందన్నారు. కార్పొరేట్లకు మోదీ ఊడిగం చేయడం తప్ప దేశ ప్రజలకు చేసేందేమీ లేదన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి లౌకిక రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేయడం, మనుస్మృతి విధానాలతో పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో అనేక కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉన్నారంటే కేవలం బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగతోనే అన్నారు. మోదీ, బాబు డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని,రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం చేసిందేమీ లేదనీ విమర్శించారు. అర్హులైన పేదలందరికీ పల్లెల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలాలు ఇస్తామన్న చంద్రబాబు ఎన్నికల హామీ నేటికీ నెరవేరకపోవడం సిగ్గుచేటన్నారు.కడప నగర సమగ్ర అభివృద్ధి కోసం, నీతిమంతమైన నగర పాలక పాలన కోసం సిపిఐ ఉద్యమాలను ఉధృతం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నగరంలో నాలుగు జోన్ల పరిధిలోని స్థానిక సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేషన్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది నగర పాలకులు మారినా కడప నగర అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలోవుందన్నారు.వ్యాపార వర్గాల నుండి పెద్ద మొత్తంలో పన్నుల మొండి బకాయిలను మొద్దు నిద్రపోకుండా ముక్కు పిండి వసూలు చేయాల్సిన బాధ్యత నగరపాలక యంత్రాంగం పై ఉందన్నారు.ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ,సహాయ కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు లింగన్న,బ్రహ్మం, మల్లికార్జున, మునెయ్య, భాగ్యలక్ష్మి,నాగరాజు,యేసు రత్నం,నరసమ్మ, దేవి,సుబ్బరాయుడు, పక్కీరప్ప, ప్రదీప్, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రత్యేకగా పెద్ద చెప్పల్లి

## అయ్యప్ప స్వాములకు గౌస్ కుటుంబం బిక్షసేవ ఏర్పాటు

## వైసీపీ రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ

కమలాపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** హిందూ ముస్లిం ల ఐక్యతకు ప్రతీకగా మతసామరస్యాని కీ ఆదర్శంగా నిలుస్తోంది.కమలాపురం నియోజకవర్గంలోని కమలాపురం మండలంలోని పెద్ద చెప్పల్లి గ్రామం..వైసీపీ రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ కు పెద్దచెప్పల్లి లో ముఖ్య అనుచరుడిగా ఉన్న ముస్లిం మైనారటి నాయకుడు షేక్ గౌస్ ఆజాం ఆయన సతీమణి షబ్బం కుటుంబీకులు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వాములకు,గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా అన్న ప్రసాద సేవ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశేష సంఖ్యలో అయ్యప్ప స్వాములుతో పాటు గ్రామంలోని మహిళలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గౌస్ కుటుంబం ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన సత్య సాయినాథ్ శర్మ కు గ్రామంలోని సత్య సాయినాథ్ శర్మ అభిమానులు బాణాసంచ పేల్చుతూ పూల మాలలతో ఘనస్వాగతం పలికారు .రాత్రి 9 గంటల సమయంలో సైతం భారీ సంఖ్యలో మహిళలు ఆయనను అభిమానులు ఆయన



కోసం వేచియుండి ఉత్సాహంగా స్వాగతం పలకడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. గురుస్వామి బలరాం అయ్యప్ప స్వామి పూజలు చేసి మంగళ హారతులిచ్చి సత్య సాయినాథ శర్మను ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు విచ్చేసిన అయ్యప్ప గురు స్వామి. అయ్యప్ప గురుస్వామి నెమలి వెంకటరమణ అప్పాజీ స్వామికి అయ్యప్ప సేవా సంఘం ఆలయ చైర్మన్ శీలం దినేష్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ పెద్ద చెప్పలి గ్రామం మతసామరస్యానికి ఐక్యతగా నిలుస్తున్నందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు .అయ్యప్ప స్వాములకు గౌస్ కుటుంబం తన సొంత ఖర్చులతో బిక్షసేవ ఏర్పాటు చేయడం హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందన్నారు.గ్రామంలో సంక్రాంతి ఉగాది రంజాన్



క్రిస్మస్ మొహరం పండగలు చెప్పలమ్మ తిరుణాల ఉత్సవం సైతం ప్రజలందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంగా నిర్వహించుకోవడం కారణంగా గ్రామం అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో ఆలయంలోని అయ్యప్ప స్వాములుతో పాటు ఎంపీటీసీ నాగరాజాచారి ఈడీగ పల్లె గ్రామ వైసిపి నాయకుడు జగన్నాథరెడ్డి రైతు సంఘం నాయకుడు కల్లూరు జనార్దన్ రెడ్డి కొండాయపల్లి సర్పంచ్ భవాని సుధాకర్ నామాల సోదరులు రమేష్,నాగరాజ ముస్లిం మైనార్టీ నాయకుడు షుకూర్ షేక్షావల్లి గ్రామంలోని వైసీపీ నాయకులు చాంద్ బాషా మహమ్మద్ గౌస్ యేసు రత్నం మర్రి సుబ్బన్న చంటి యేసు రత్నం మర్రి సుబ్బన్న చంద్రపాల్ నామాల శేఖర్ బీసీ కాలనీ గౌస్ ఆది ప్రదీప్ ఈడిగపల్లె ఫిల్టర్ రమణయ్య పాల్గొన్నారు

# తోపు నోటి వెంట కోతలు తప్ప.. చేతలు ఉండవు

## సొంత గ్రామంలో రోడ్డు వేయలేడు, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించలేడు

## తోపుదుర్తి వేదికగా ప్రకాష్ రెడ్డి పై నిప్పులు చెరిగిన పరిటాల సునీత

## రూ.2.75 కోట్ల వ్యయంతో విద్యుత్ స్టేషన్, 60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం

## ప్రకాష్ రెడ్డి స్వగ్రామం తోపుదుర్తిలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఘన స్వాగతం

రాప్తాడు నియోజకవర్గం,**కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** తాను తోపును అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోతలు తప్ప.. చేతల్లో అభివృద్ధి ఎక్కడా చూపించలేని దద్దమ్మ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో బుధవారం రోజు ఎమ్మెల్యే పరిటాల సునీత నూతన విద్యుత్ సబ్ స్టేషన్, 60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2.72 కోట్లతో నిర్మించిన 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక టిడిపి నాయకులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సిసి రోడ్లను కూడా ఆమె ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తోపుదుర్తి గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు. గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ లేక గత కొన్ని సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడ రెండు చెరువులు నిండాయని కానీ.. పంటలు సాగు చేయాలంటే విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండేవని గుర్తు చేశారు. ఈ సమస్యలు అధిగమించేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించామన్నారు. గత ప్రభుత్వంలో



ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న దద్దమ్మ దీనిని పూర్తి చేయలేకపోయారన్నారు. ఆయనకు ఎక్కడ చూసినా కమీషన్లు కావాలని అందుకే తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క పనిని ముందుకు సాగనివ్వలేదన్నారు. సొంత గ్రామంలో కనీసం విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయించుకోలేని అసమర్ధుడు ఆ సైకో అని తీవ్ర వ్యాఖ్యలు



చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం ఆగిపోయి.. పూర్తిగా రద్దు చేస్తారన్న క్రమంలో తాను ప్రత్యేకంగా చొరవ తీసుకొని కాంట్రాక్టర్ తో మాట్లాడి పాత ధరలకే నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. నిర్ణీత కాలంలోనే దీనిని పూర్తి చేసామన్నారు. అయితే ప్రారంభోత్సవం కాస్త ఆలస్యంగా జరిగిందన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం వలన తోపుదుర్తి, వేపచెర్ల, పాలచెర్ల గ్రామాలలోని సుమారు 2వేల మంది ప్రజలకు రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. తోపుదుర్తి గ్రామంలో 24 గంటల ఫీడర్, తోపుదుర్తి వ్యవసాయ ఫీడర్, వేపచెర్ల ఫీడర్, పిండికుంట ఫీడర్లకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఎన్నికల ముందు మాత్రమే తాను రాజకీయాల గురించి మాట్లాడుతానని ఇప్పుడు ఓట్లు వేసిన వేకపోయినా అందరూ నా వారేనన్నారు. గతంలో ఇక్కడున్న తోపు ఏదో చేస్తారన్న ఉద్దేశంతో గెలిపిస్తే కనీసం సొంత గ్రామానికి కూడా రోడ్డు వేయించలేని వాడిగా మిగిలిపోయారన్నారు.



ఇళ్ల నిర్మాణాల పేరుతో 80 కోట్ల రూపాయలు దోపిడీ చేశారన్నారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేక అనంతపురం తగరకుంట రోడ్డులో వెళ్లే చాలామంది ఐదేళ్లపాటు నరకం చూసారన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్డును పూర్తి చేస్తున్నట్లు



చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కడ ఉన్న అధికారులు వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల విద్యుత్ లైన్లు మార్చే సమయంలో లైన్మెన్లు కూడా ప్రమాదాలు బారిన పడుతున్నారన్నారు. ఇకనుంచి ఇలాంటి వాటి విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్లు మంజూరులో కూడా గతంలో పార్టీని చూశారని... ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడ ఉండకూడదన్నారు. గ్రామంలో పార్టీల కతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. గ్రామంలో నూతనంగా మారెమ్మ ఆలయం నిర్మాణంతో పాటు పలు పనుల గురించి విజ్ఞప్తి చేశారని ఖచ్చితంగా వీటన్నిటిని త్వరలోనే చేపడుతామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు.

## అండర్ బ్రిడ్జిల వద్ద వర్షపునీరు ఆగకుండా

# ఎప్పటికప్పుడు పంపింగ్ చేయండి.


## ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య.




**కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** దిత్వా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వలన అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు పంపింగ్ చేయాలని, మ్యాన్ హోల్స్ ఉన్న బ్యారికేడ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తుండడంతో బుధవారం ఉదయం నగరంలో అండర్ బ్రిడ్జిలను, లోతట్టు ప్రాంతాలను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలో ఎక్కడా త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని, ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి, క్లోరినేషన్ చేయాలని తెలిపారు. చిన్న కాలువల్లో వర్షపు నీటితో పాటు కొట్టుకొచ్చిన చెత్త, మట్టి తొలగించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తొలగించాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. 24 గంటలు కంట్రోల్ రూమ్ పనిచేయాలని, వచ్చిన పిర్యాదులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా 0877-2256766, 9000822909 నంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, మహేష్, తదితరులు ఉన్నారు

## ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర యూత్

# అధ్యక్షులుగా జాకట దినేష్ నియామకం.




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** ఏపీ రాష్ట్ర మాల మహానాడు (జాకట విజయ్ శేఖర్ వర్గం) 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుక సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ చేతుల మీదుగా గతంలో కడప జిల్లా యూత్ అధ్యక్షులుగా శ్రద్ధతో, నిబద్ధతతో పనిచేసిన జాకట దినేష్ ని ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా తన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ మీడియాతో మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసిన జాకట దినేష్ సేవలను గుర్తించి రాష్ట్ర యూత్ అధ్యక్ష పదవికి ఎన్నుకున్నామని తెలిపారు.భవిష్యత్తులో కూడా సంఘం బలోపేతం కోసం జాకట దినేష్ మరింత శక్తివంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సమస్యల పరిష్కారానికి సంఘం తరపున నిరంతరం పోరాటం కొనసాగుతుందని చెప్పారు.విద్యార్థుల హక్కులు, సమస్యలు, అవకాశాలపై కట్టుదిట్టమైన పోరాటం జరుగుతుందని వెల్లడించారు. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర యూత్ అధ్యక్షులు జాకట దినేష్ మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ కి, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ, సంఘం బలోపేతం కోసం తాను క్షేత్రస్థాయిలో సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, అణగారిన వర్గాల సమస్యలు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడతానని తెలిపారు.

## మొదటి రోజు జోరు కనిపించని నామినేషన్లు




ఆత్మకూరు,/ **కదిలించే వార్త/ డిసెంబర్ 03** : గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ దాఖలు మొదటి రోజున ఆత్మకూరు మండలంలో పెద్దగా జోరు కనిపించలేదు. ఒక్కో గ్రామపంచాయతీలో తక్కువ సంఖ్యలోనే అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. చౌళ్లపెల్లి, హౌస్ బుజుర్గు, కటాక్షపూర్, కొత్తగట్టు, నాగయ్యపల్లి, నీరుకుళ్ళ గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలయ్యింది. మొత్తం ఆరు గ్రామాల్లో ఆరు నామినేషన్లు మాత్రమే నమోదయ్యాయి. ఇక వార్డు సభ్యుల స్థానాలకు: కామారం గ్రామం 5 కటాక్షపూర్ 7 కొత్తగట్టు 5 నీరుకుళ్ళు 2 నాగయ్యపల్లి 1 మొత్తంగా 20 నామినేషన్లు మాత్రమే మొదటి రోజు దాఖలు కావడం గమనార్హం. గ్రామాల్లో ఇంకా రాజకీయ వేడి పెరగాల్సి ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా నరేన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.





కమలాపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** కమలాపురం వైయస్సార్ సిపి ఇన్ చార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలు కమలాపురం నగర్ పంచాయతీలో ఉన్న క్షేత్రాలయంలో జిల్లా రైతు నాయకుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అనాధ బాలల మధ్య కేక్ కట్ చేసి అక్కడే అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అలాగే స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం ఉత్తమ రెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, ఎర్రగుడిపాడు చెన్నకేశవరెడ్డి,తురకపల్లె రాజశేఖర్ రెడ్డి, ఆర్ వి ఎన్ ఆర్, గండ్లూరు దానం, లక్ష్మీనారాయణ రెడ్డి, సాదిక్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా
## భవన నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు.

### అదనపు అంతస్థుల నిర్మాణాలను టిడిఆర్ బాండ్లతో చేసుకోవచ్చు
### మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** తిరుపతిలో నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో భవన నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. బుధవారం తిరుపతి నగరములో తిరుమల బైపాస్ రోడ్డు నందు మరియు ఎన్. జి. వో. కాలనీ నందు నిర్మిస్తున్న అనధికార అదనపు అంతస్థు నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పరశీలించామని డిసిపి ఖాన్ తెలిపారు అక్కడ జరుగుతున్న అదనపు నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేక పోవడంతో నిర్మాణాలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు మూర్తి, మధు టిపిఓ వంశీ, టిపిబిఓ శరన్ రాజ్ సంతోష్, హరీష్ మరియు ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆగష్టు 31 వ తేదీ తరువాత జరుగుతున్న అన్ని భవన నిర్మాణాలపై శాటిలైట్ నిఘా ఉందని తెలిపారు. ఈ మేరకు ఎవరైనా నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు, అదనపు అంతస్థుల నిర్మాణాలు చేస్తే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఎవరైనా అదనపు అంతస్థుల నిర్మాణం చేయాలనుకుంటే నిబంధనల మేరకు టిడిఆర్ బాండ్లను వినియోగించి చేసుకోవచ్చని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ లోపు ఏవైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగి ఉంటే బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్) ద్వారా క్రమబద్ధీకరణ చేసుకోవాలని తెలిపారు. ఈ విషయాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని తెలిపారు

## వైఎస్ జగన్‌ను కలిసిన సాకే చంద్రశేఖర్





అనంతపురం, **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ బుధవారం తాడేపల్లిలో కలిశారు. ఆయనతో పాటు యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, నగర ఉపాధ్యక్షుడు వినీత్, నగర ప్రధాన కార్యదర్శి మసూద్, ఎస్టీ సెల్ నగర కార్యదర్శి యోగేష్ నాయక్‌లు వైఎస్ జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఇటీవల అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అనంతపురంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపడితే వైసీపీ నాయకులపై పోలీసులు అక్రమ కేసులు పెట్టిన విషయాన్ని వైఎస్ జగన్ దృష్టికి సాకే చంద్రశేఖర్ తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వివరాలను జగన్‌కు చూపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు వైఎస్ జగన్ తెలియజేశారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దని, ధ్కైర్యంగా పని చేయాలని వైఎస్ జగన్ సూచించారు.

## బాబయ్య స్వామి ఉరుసుకు
## భోజనం ఏర్పాటు చేసిన మంత్రి సవిత



పెనుగొండ **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో, పెనుకొండ పట్టణంలో 753వ బాబయ్య స్వామి ఉరుసు సందర్భంగా, మంత్రి సవిత విచ్చేసే భక్తాదులకు భోజన వసతి ఏర్పాటు చేసి అందజేశారు.గత 15 సంవత్సరాలుగా ఈ ఉరుసుకి విచ్చేసే భక్తులకు భోజనం అందిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ వేడుకకు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్ర పటానికి పూలమాల వేసి
## నివాలులు అర్పించిన మంత్రి సవితమ్మ.



పెనుగొండ**కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బాలకృష్ణ చౌదరి గత వారం క్రితం అనారోగ్యంతో బాధపడుతు చనిపోయారు .నేడు వారి ఇంటికి వెళ్లి చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులని పరామర్శించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ.

## ప్రధాన మంత్రి స్వనిది పథకం కింద విరివిగా రుణాలు మంజూరు చేయాలి

### బ్యాంకర్లకు కేటాయించిన రుణాలను లక్ష్యం మేరకు మంజూరు చేయాలి ఇంచార్జి జాయింట్ కలెక్టర్ కమీషనర్ ఎన్.మౌర్య






తిరుపతి కలెక్టరేట్ **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** కార్యాలయంలో బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ ఎన్. మౌర్య బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి ఓ రాజేష్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ ఆర్ ఎం పరమేశ్వర్ నాయక్, నాబార్డ్ డిడిఎం సునీల్, ఎల్ డి ఎం రవి కుమార్ లతో కలసి డి సి సి/ డి ఎల్ ఆర్ సి 2 వ త్రైమాసిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, ఎస్ హెచ్ జి లు రుణాలు మరియు వ్యవసాయ, పాడి రైతులకు రుణాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. ప్రైవేట్ బ్యాంకర్లు అందరు విద్యా రుణాలను మంజూరు చేసి పురోగతి సాదించాలన్నారు విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా క్రాప్ ఇన్సురన్సు పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. క్రాప్ లోన్స్ కు అర్హత కలిగిన లబ్దిదారులకు క్రాప్ ఇన్సురెన్స్ కవర్ అయ్యేలా చూడాలని తెలిపారు. బి.సి., ఎస్.సి, మైనారిటీ కార్పోరేషన్ రుణాలు అందరు సద్వినియోగం చేసుకునేలా బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ముద్ర, స్టాండప్ ఇండియా రుణాలను బ్రాంచ్ ల వారీగా లక్ష్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. బీసీ, మైనార్టీ కార్పొరేషన్ సంబందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి రుణాలను సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా వ్యవసాయ హార్టి కల్చర్, పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రసాద్ దాశరథ రామి రెడ్డి, రవి కుమార్, మెప్మా పిడి ఇష్రైన్ మేనేజర్లు బ్యాంకర్లు ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం

### వైయస్సార్ ఆశీస్సులు, జగనన్న ప్రజాదరణ, కార్యకర్తల రెక్కల కష్టమే వైసీపీ పార్టీ మనుగడ
### టిడిపి గూండాలు మరియు అధికారుల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
### పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో ఎంపీ అవినాష్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి






పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, వైయస్సార్సీపి పార్టీ మనుగడకు వైయస్సార్ ఆశీస్సులు, జగనన్న ప్రజాదరణ మరియు ముఖ్యంగా కార్యకర్తల రెక్కల కష్టమేనని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి గుండాల మరియు అధికారుల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బుధవారం నిర్వహించినటువంటి పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటు సమావేశంలో జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి మరియు వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా, నిరుద్యోగ భృతి మహిళలకు ఏడాదికి 18000 వంటి పథకాలను దూరం చేశారని, పేద ప్రజల వైద్యానికి మరియు వైద్య విద్యకు ప్రాధాన్యతనిస్తూ పులివెందులలో మెడికల్ కాలేజీకి వచ్చిన 50 సీట్లను వెనక్కి పంపి సామాగ్రిని కూడా తరలించిన నీచమైన ప్రభుత్వం కూటమిదని, పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో పోలీసుల అండతో టిడిపి గుండాల దౌర్జన్యంతో వైకాపా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తో పాటు ఇతర నాయకుల పై దాడులు చేసి పెట్రోల్ పోసి నిప్పు పెట్టి భయానక వాతావరణం సృష్టించడమే కాకుండా తిరిగి బాధితులపైనే కేసులు పెట్టే నీచ సంస్కృతిని పెంపొందించారని, పులివెందుల ప్రాంతంలో అరటి రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని కనీసం కోల్డ్ స్టోరేజ్ని నిర్వహించే పరిస్థితుల్లో కూడా కూటమి ప్రభుత్వం లేదని ఇలాంటి దారుణమైన పరిస్థితులను గతంలో ఎన్నడూ చూడలేదని, రానున్న కాలంలో పార్టీ శ్రేణులు మరింత శ్రమించి స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు.

**పి పి విధానం పవన్ కళ్యాణ్ కి మాత్రమే వర్తిస్తుంది:**
**ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి**
**తెలుగుదేశం పార్టీ నాయకులకు లేదు:**

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి: కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అంటూ ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని, పి పి విధానం పవన్ కళ్యాణ్ కు మాత్రమే వర్తిస్తుందని పి పి అంటే పవర్ ప్రోటోకాల్ ప్యాకేజీ అని, దుర్మార్గపు ఆలోచనలతో ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ జడ్పిటిసి ఎన్నికలలో విజయం సాధించారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైకాపా పార్టీ ప్రజల నుండి ఓట్లను అభ్యర్థించాల్సిన అవసరంలేదని, జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అవినాష్ రెడ్డి ల ఫోటోలతో ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అధికార పార్టీ అఘాయిత్యాలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ జెండాను ఎగరవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డి ఐ ఎస్ మదన్ మోహన్ రెడ్డి దుష్యంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ఆయా మండలాల వైకాపా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటరీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత
### 48 మంది లబ్ధిదారు లకు 20 లక్షల 19,339 రూపాయల చెక్కులని అందజేసిన మంత్రి సవిత






పెనుగొండ **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం నందు పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 48 చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ గారు చెక్కులని అందజేశారు

ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేసిన లబ్ధిదారుల వివరాలు .

**పెనుకొండ మండలం**

1) కురుబవాండ్లపల్లి శాంతి నాయుడు 31,270
2)మావటూరు తులసమ్మ 70,392
3) నాగులూరు మహమ్మద్ 22,600
4)అడదాకులపల్లి రామకృష్ణ నాయక్ 85,440
5)గుట్టురు ఇందు 53,734
6)కురుబవాండ్ల పల్లి పార్వతి 35,000

**సోమందేపల్లి మండలం**

7) సుద్దకుంటపల్లి అదినారాయనప్ప 51,098
8) కేతగానిచెరువు నవిత 41,934
9) సుద్దకుంటపల్లి సుబ్బమ్మ 23,400
10)ఆనందపురం యశోద 41,112
11)జూలకుంట హనుమయ్యా 36,783
12)జూలకుంట నారాయణ 20,000
13)సోమందేపల్లి నిర్మలమ్మ 20,000
14) బ్రహ్మణపల్లి దాదపీర్ 54,084
15) మాగే చెరువు ఉమాదేవి 20,000
16)రూకలపల్లి జ్యోతి 46,942

**గోరంట్ల మండలం**

17) బూదీలవాండ్లపల్లి నారాయణస్వామి 58,671
18) బి కొత్తపల్లి తండా శాంతి 30,028
19)రెడ్డి చెరువు కట్ట తలారి నరసింహప్ప 21,883
20) గోరంట్ల వడ్డే రంగమ్మ 31,084 21) గోరంట్ల బొబ్బిలి హేమ సుందర్ 143,255
22) కమ్మవారిపల్లి గొల్ల వర్షిని 20,395 23) మల్లాపల్లి ప్రసన్న 50,000
24) గోరంట్ల అబీద 42,506
25) గోరంట్ల మంగళ పద్మనాభం 75,796
26) గంగంపల్లి బాబ్జీ నాయక్ 25,530
27) గంగంపల్లితాండ కృష్ణనాయక్ 25,000

**పరిగి మండలం**

28) పెదరెడ్డిపల్లి నరసింహ రెడ్డి 30,000
29)శాసనకోట అజయ్ కుమార్ 41'715
30) మోదా పవిత్ర 25,574
31) పరిగి లావణ్య 66,446
32) చిన్నపల్లి సుహాస్ 25,932
33) పరిగి ఆదివమ్మ 35,914
34) ఊటుకూరు చెన్న కృష్ణారెడ్డి 53,734
35) ఊటుకూరు శ్రీధర్ 38,306
36 శాసనకోట మంజుల 51,309
37) విట్టపల్లి జయరాజు 45,841
38)విట్టపల్లి తన్వీ 20,000
39) పెదరెడ్డిపల్లి నరసింహారెడ్డి 71,051
41) సీతారామపురం రామచంద్రప్ప24,746
42)పరిగి అచ్చేప్ప 66,717

**రొద్దం మండలం**

43) చెరుకూరు గౌరమ్మ 30,028
44) రెడ్డిపల్లి ముత్యాలమ్మ 33,147
46) సానిపల్లి గాయత్రి 32,000
46) రొద్దం నంజమ్మ 62,000
47) పెదమంతురు ఉమక్క 20,000
48)నల్లూరు తలారి రేఖ 46,942

## రూ.2 లక్షల విలువ చేసే పేలుడు పదార్థాలు, నిందితుల అరెస్ట్



తాడిపత్రి, క్రైమ్, **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :**

రూ.2 లక్షల విలువ చేసే పేలుడు పదార్థాలు:

నేరము చేయుటకు ఉపయోగించిన కారు సుత్తి, తదితర పరికరాలు స్వాధీనం... ముగ్గురి అరెస్టు పెద్దవడుగూరు మండలం కోనాపురంలోని కార్తికేయ ఎంటర్ప్రైజెస్ ఎక్స్లోజివ్ మ్యాగజైన్లో జరిగిన దొంగతనం కేసు ఛేదింపు సదరు మ్యాగజైన్లో చేసిన పనికి యజమాని జీతం ఇవ్వకపోవడంతో మాజీ డ్రైవరే దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో వెల్లడి దొంగలించిన పేలుడు పదార్థాలను అమ్మి తనకు రావాల్సిన జీతానికి సరి చేసుకోవాలని యత్నించి పోలీసులకు చిక్కిన వైనం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు మీడియాకు వివరాలు వెల్లడించిన తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి

**నిందితుల వివరాలు :**

(1) నగరి రవికుమార్, వయస్సు 26 సం.లు, చందన గ్రామం, యాడికి మండలం (2) చిట్టావుల రాము, వయసు 29 సం.లు, నాగిరెడ్డి కాలనీ, పామిడి మండల కేంద్రం (3) ఉప్పర వీరేష్, వయస్సు 33 సం.లు, మద్దికేర మండల కేంద్రం, కర్నూల్ జిల్లా (ప్రస్తుతం కల్లూరు గ్రామం, గార్లదిన్నె మండలం)

**కేసు నమోదు :**

ఈనెల ఒకటవ తేదీ రాత్రి పెద్దవడుగూరు మండలం కోనాపురం గ్రామ పొలంలో ఉన్న కార్తికేయ ఎంటర్ప్రైజెస్ ఎక్స్లోజివ్ మ్యాగజైన్లో ఎక్స్లోసివ్ మెటీరియల్ దొంగతనం జరిగినట్లు ఆ యజమాని శ్యాంకిరణ్ ఫిర్యాదు చేశారు. దీంతో పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ లో .159/2025 ఖ/ం 331 (4), 305 (ఘ) 1908 గా నమోదు చేశారు

వేగవంతమైన దర్యాప్తు ... కేసు ఛేదింపు... అరెస్టు

ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. పెద్దవడుగూరు సీఐ రామ సుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులుల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.ఈ క్రమంలో రాబడిన సమాచారం మేరకు పెద్దవడుగూరు సిఐ, ఎస్సై ల ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి క్రిష్టిపాడు గ్రామ సమీపంలో నిన్న రాత్రి ముగ్గుర్ని అరెస్టు చేశారు.

**నేపథ్యం:**

ప్రస్తుతం అరెస్టయిన ముగ్గురిలో రవికుమార్ ముఖ్యుడు. ఇతను కొన్ని సంవత్సరాల క్రితం ఫిర్యాది శ్యాం కిరణ్ కి చెందిన ఎక్సప్లోజివ్ మ్యాగజన్లో డ్రైవర్ పని చేసేవాడు. ఆ సమయంలో ఇతనికి ఇవ్వాల్సిన కొన్ని నెలల జీతం సరిగా ఇవ్వనందున డ్యూటీ మానేశాడు. ఆ తర్వాత ఇవ్వాల్సిన జీతం గురించి పలుసార్లు అడిగినా ఇవ్వనందున అందులో ఉన్న ఎక్సప్లోజివ్ మెటీరియల్ ను దొంగతనం చేసుకొని వాటిని అమ్మి తీసుకోవాలని పథకం వేసుకున్నాడు. అతనికి పరిచయం ఉన్న చిట్టావుల రాము, ఉప్పర వీరేష్ ల చర్చించి వారి సహకారం తీసుకున్నాడు. ముగ్గురూ కలసి అనుకున్న ప్రకారం... 01-12-2025 తేదీ రాత్రి పెద్దవడుగూరు మండలం కోనాపురం గ్రామ పొలంలో ఉన్న కార్తికేయ ఎంటర్ప్రైజెస్ ఎక్స్లోజివ్ మ్యాగజైన్లో ఎక్స్లోసివ్ మెటీరియల్ దొంగతనం చేశారు. సదురు సరుకును విక్రయించి సొమ్ము చేసుకోవడం కోసం దాచిపెట్టినట్లు విచారణలో వెల్లడైంది.

## ప్రముఖ పారిశ్రామిక వేత్త
# గంటా రామారావు జన్మదిన వేడుకలు

**అంధుల కాలనీలో అన్న దానం కార్యక్రమం**

**అన్నదానం చేస్తున్న మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ కుమార్ రెడ్డి**





కమలాపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన స్నేహితుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త గంటా రామారావు (హైద్రాబాద్) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంధుల కాలనీలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. అందుకే ప్రతి ఏటా తన ప్రియ మిత్రుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. ఇందులో భాగంగా ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం కాలనీవాసుల సమక్షంలోనే కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని, వారి స్నేహం చిరకాలం కొనసాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ కుమార్ రెడ్డి తోపాటు ఆయన మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిజనర్స్ ఎస్కార్ట్ సిబ్బందికి, గార్డు డ్యూటీల సిబ్బందికి,
# పీఎస్వోలకు ఫైరింగ్ సాధన



అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... ప్రిజనర్స్ ఎస్కార్ట్ సిబ్బందికి, గార్డు డ్యూటీల సిబ్బందికి, పీఎస్వోలకు ఫైరింగ్ సాధన ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని మన్నీల మైదానంలో ఈరోజు ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఫైరింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రిజనర్స్ ఎస్కార్ట్ లోను మరియు శాంతి భద్రతల నిర్వహణలో విధుల నిర్వహిస్తున్న సిబ్బందికి అధునాతన ఆయుధాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాలను పెంపొందించడమే ఈ శిక్షణ కార్యక్రమం లక్ష్యం.

శిక్షణలో భాగంగా సిబ్బందికి...

ఆర్మ్స్ హ్యాండ్లింగ్, సేఫ్టీ ప్రోటోకాళ్ల అమలు,

క్లోజ్ రేంజ్ లాంగ్ రేంజ్ ఫైరింగ్ టెక్నిక్స్,

అత్యవసర పరిస్థితుల్లో ఆయుధ వినియోగ నైపుణ్యాలు

వంటి అంశాల్లో అనుభవజ్ఞులైన శిక్షకుల పర్యవేక్షణలో జరిగిన ప్రాక్టికల్ ఫైరింగ్ సెషన్లలో సిబ్బంది అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ మాట్లాడుతూ... పౌర భద్రత, చట్ట-సువ్యవస్థ పరిరక్షణలో ఏ.ఆర్ సిబ్బంది కీలకమైన బాధ్యతలను నిర్వర్తిస్తారని, ఈ శిక్షణ వారి నైపుణ్యాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో భవిష్యత్తులో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తూ సిబ్బందిని ఆధునిక సవాళ్లను ఎదుర్కొనేలా తయారు చేస్తామని చెప్పారు.

**పాల్గొన్న వారు:**

ఆర్ ఐ పవన్ కుమార్ , ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్ , మగ్బూల్, ఏ.ఆర్ పోలీస్ సిబ్బంది, ఆయుధ శిక్షణ ఇన్‌స్ట్రక్టర్లు

# "మీ మొబైల్ మీ ఇంటికి"

**అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ వినూత్న ప్రజా సేవా కార్యక్రమానికి శ్రీకారం**



అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రజల ఇంటి వద్దకే పోలీసులు అందజేసేలా కార్యాచరణ గురువారం(రేపు) ఈకార్యక్రమాన్ని ప్రారంభించి అందజేయనున్న జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామ పోలీసు అధికారులు ప్రజల సేవలో నూతన ఆవిష్కరణలకు పునాదులు వేస్తూ అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ "మీ మొబైల్ మీ ఇంటికి" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ద్వారా ఫిర్యాదులను స్వీకరించి వాటిని గుర్తించి, యజమానులకు నేరుగా వారి గృహాల వద్దకు వెళ్లి అందజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ ట్రాకింగ్ పద్ధతుల సహాయంతో పోలీస్ బృందాలు గుర్తించిన మొబైల్ పరికరాలను సంబంధిత యజమానులకు పారదర్శకంగా, వేగంగా తిరిగి అందజేయనున్నారు. ప్రజలకు పోలీస్ స్టేషన్‌కు పలుమార్లు రావాల్సిన అవసరం లేకుండా, సేవలను ఇంటివద్దకే తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..."ప్రజల భద్రతతో పాటు వారి ఆస్తి రక్షణ కూడా మా బాధ్యత. ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు తిరిగి అందజేయడానికి ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉండకూడదు. అందుకే 'మీ మొబైల్ మీ ఇంటికి' సేవను ప్రారంభిస్తున్నాం." అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పోలీసుశాఖ భవిష్యత్తులో కూడా సాంకేతికత ఆధారిత ప్రజాసేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.

## బాధితులకు రూ.37.50 వేల
# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.**



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, రామచంద్రాపురం, చంద్రగిరి, పాకాల, యర్రావారి పాలెం మండలాలకు సంబందించిన పలువురికి రూ.37 లక్షల 50 వేల రూపాయలను వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే కొలువర్తి నాని తెలిపారు. బుధవారం తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లో ఉన్న నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం కోసం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేయడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మేకల తిరుమలరెడ్డి చేకూరి జనార్ధన్ చౌదరిజనార్ధన్ చౌదరి, ఎన్ చిన్నబాబు,, కోరా హరిప్రసాద్ ఎల్ మహేష్ నాయుడు, పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్, కె. నరసింహరెడ్డి, బాదురు కోటేశ్వర్ రెడ్డి, నాదముని యాదవ్, మధుసూదన్ రెడ్డి, ఎల్ సురేందర్ నాయుడు, మునిరత్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్

1. సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని.

# శాసనసభ్యులు సునీల్ కుమార్ జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



గూడూరు **కదిలించే వార్త/ డిసెంబర్ 03 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో మరియు డాక్టర్ పాశం సునీల్ కుమార్ శాసనసభ్యులు, గూడూరు నియోజకవర్గం వారి ఆదేశాల మేరకు డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కాలేజ్ సహాయ సహకారంతో, 06-12-2025 తేదీన అనగా ఈ శనివారం నాడు ఉదయం 8 గంటల నుంచి గూడూరులి లోని డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించబడును.03-12-2025 ముఖ్య అతిథులుగా గౌరవ ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ.. పాశం సునీల్ కుమార్ శాసనసభ్యులు, గూడూరు నియోజకవర్గం వారు మాట్లాడుతూ, ఈ జాబ్ మేళాలో చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 15లి బహుళ జాతీయ కంపెనీలలో లి700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు.

రిజిస్ట్రేషన్ లింకు:

రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 05-11-2025. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు

ఇతర వివరములు కొరకు సంప్రదించండి:9700561225,o918639835953, 9988853335.(కాల్ సెంటర్)

ఈ కార్యక్రమంలో శ్రీ. చెన్నయ్య గారు ,స్కిల్ హబ్ కోఆర్డినేటర్, ఏపీ ఎస్ ఎస్ డి సి, శ్రీ చెంచయ్య గారు ఈఎస్సీ కోఆర్డినేటర్, గూడూరు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గమనిక : జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెను

- ఆర్. లోకనాథం,
జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, కలెక్టరేట్,
తిరుపతి జిల్లా

# రైతాంగ సమస్యలు పట్టించుకోవాలి

**పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి**

**తెలంగాణ తరహాలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి**

**తిరుపతి రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట నివారణకు చర్యలు చేపట్టాలి**

**సిపిఎం మాజీ పార్లమెంట్ సభ్యులు పెనుమల్లి మధు**



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 03:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు పట్టించుకోవల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు పి. మధు డిమాండ్ చేశారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోవడమే కాకుండా, అప్పుల పాలవుతున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతాంగ సమస్యలు గుర్తించి పరిష్కరించకుండా... సభలు, సమావేశాలు, రంగు రంగుల ప్రకటనల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. వరి పంటకు కనీస మద్దతు ధర లేకపోవడంతో ఉభయగోదావరి జిల్లాల్లో రైతులు నష్టపోయారన్నారు. ఎకరాకు 10 నుంచి 20 బస్తాలు వరి దిగుబడి తగ్గిపోయిందని... ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతుల గురించి చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏవీ అమలు కావడం లేదని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ. 20 వేలు ఇస్తామని ప్రకటించి, మొదటి విడత నేటికీ ఇవ్వలేదన్నారు. కౌలు రైతులను అన్నదాత సుఖీభవ పథకంలో చేరుస్తామని చెప్పి వారిని పట్టించు కోకపోవడం దారుణమని అన్నారు. కౌలు రైతులకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి 19 నెలలు కావస్తున్న ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు.. 23 రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రకటించిన కేంద్రం నేటి వరకు పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రంగా అప్పుల్లో కూరుకు పోయారని వెల్లడించారు. వ్యవసాయ ఖర్చులు పెరిగాయని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా, మరోవైపు యూరియా ధరలు బస్తాపై ?100 నుంచి ?150 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని అన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు ధర కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు హామీ ఇచ్చారని .... జిల్లాలో మామిడి రైతులు పంటను బాగా పండించినా... గిట్టుబాటు ధర లేదని గుర్తు చేశారు. కేజీకి 8 ధరతో ఫ్యాక్టరీలు కొనుగోలు చేయాలని, నాలుగు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ప్రకటించారని ఆచరణలో అమలు కాలేదని గుర్తు చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతుల నుంచి మూడు నుంచి నాలుగు రూపాయలకు కొనుగోలు చేసి వారికి మద్దతు ధర లేకుండా చేశారన్నారు. మిర్చి రైతులకు గతంలో క్వింటాలుకు 24 వేల రూపాయలు వచ్చేదని ఇప్పుడు 8 వేలరూపాయలకు పడిపోయిందని అన్నారు. పొగాకు రైతులకు 18 వేలు ధర వస్తే ఇప్పుడు 6 వేలనుంచి 9 వేల రూపాయలకు పడిపోయిందన్నారు. మొక్కజొన్న పంట 2400 రూపాయల మద్దతు ధర నుంచి రూ.1600లకు పడిపోయిందన్నారు. ఉల్లి రైతులకు ధర లేదని రెండు రూపాయలకు పడిపోయిందని గుర్తు చేశారు. పత్తి రైతులకు చంద్రబాబు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఆ తర్వాత ఎకరాకి 2 వేలు ఇస్తామని అది కూడా ఇవ్వలేదని అన్నారు. టమేటా ధర రూపాయికి పడిపోయిందన్నారు. శనగ పంట గతంలో పదివేల రూపాయలు ధర ఉంటే ఇప్పుడు 7500 రూపాయలుకు పడిపోయిందని అన్నారు. ఏ పంటకూ గిట్టుబాటు ధర రైతాంగానికి లేకపోవడం వల్ల రైతులు అప్పుల ఊబిలో . కూరుకు పోయారన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో 50 లక్షల మంది రైతులు ఉంటే వారి సంఖ్యను తగ్గించడం దారుణమన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉచిత పంటలకు భీమా సౌకర్యం కూడా ఎత్తివేయడం దారుణమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంటలకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

తిరుపతి రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట జరిగే అవకాశం

తిరుపతి రైల్వే స్టేషన్ లో

ప్రయాణికులకు భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపించారు. తిరుపతి రైల్వే స్టేషన్ లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా విస్తరణ పనులు చేస్తున్నారని ... ఈ కారణంగా ప్రయాణికులకు భద్రత లేదని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పెనుమల్లి మధు డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ ఇరుకుగా ఉండటం వల్ల ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, జి. బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## అనాధ శవాలకు. అభద్రతా భావం
# కల్పిస్తున్న రుయా వైద్యశాల సిబ్బంది

**మానవతా దృక్పథంతో వ్యవహరిస్తున్న ఎం ఎన్ ఓ లు**

**రుయా వైద్యశాలసూపరిండెంట్ డాక్టర్ జై రాధా, హెల్త్ ఇన్స్పెక్టర్ కె ఆర్ ప్రకాష్ వెల్లడి**



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 03:** స్థానిక రుయా వైద్యశాలలో అనాధ శవాలకు సదరు వైద్యశాల అందిస్తున్న సేవలలో ముఖ్య పాత్ర వహిస్తున్న సదరు సిబ్బంది ఎం ఎన్.ఓ లు, యంత్రాంగం వారానికి 8 ఉంటాయి. ఒకరోజు ఒకటి రెండు ఉంటాయి అంతకంటే ఎక్కువగా ఉన్న రోజులు ఉంటాయి. అయితే విధి నిర్వహణలో ఉన్నటువంటి రుయా హాస్పిటల్ నందు హెల్త్ ఇన్స్పెక్టర్ కె.ఆర్ .ప్రకాష్, రుయా హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్, జై రాధా ఆదేశాల మేరకు ఆ అనాధ శవాలు దగ్గరికి వెళ్లి వారి యొక్క చిరునామా ఏమన్నా ఉన్నాయా అని చూడడంతో పాటు వెంటనే హాస్పిటల్ వద్ద విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ కు సమాచారాన్ని అందజేసి ఆ శవాలను పోస్టుమార్టం వద్ద భద్రపరచడం జరిగింది. కొంతమంది దాతలు సహకారంతో అనాధ శవాలకు ప్యాకింగ్ కోసం ఆ సేవలను కట్టుతిట్టమైన భద్రత మధ్య ప్యాకింగ్ చేసేందుకు హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ ప్రత్యేక చొరవ తీసుకుని ఒక బుక్కును ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఆ శవాల యొక్క వివరాలను అందరూ పొందుపరచడం జరుగుతున్నది. అనాధ శవాలు కోసం ఈవిధ గ్రూపుల్లో విస్తృతంగా వాటిని ప్రచారం చేయించడంతోపాటు అనాధ శవాలకు సంబంధించి ఎవరైనా గుర్తుపట్టి వారి కుటుంబ సభ్యులు వస్తే వారికి అందజేయడం జరుగుతున్నది. ఈ అనాధ శవాలు అక్కడ నుంచి తీసుకు వెళ్లేందుకు ఎం.ఎన్.ఓ.లు, దయాసాగర్, రాజేష్ ,పాండు లు ప్రత్యేక చొరవ తీసుకుని ఆసుపత్రి ఆవరణంలో ఎక్కడ ఉన్న వాటిని అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమాచారాన్ని%శ్రీ% తెలియజేసి ఆ శవాలను పోస్టుమార్టం గదిలో భద్రపరచడం జరుగుతుంది. వారి సేవలకు విలువ కట్టలేం.. అనాధ శవాలకు అన్ని తామే సేవలు వారి కుటుంబ సభ్యుల కన్నా సేవలందిస్తున్నామని వాటికి భరోసా కల్పిస్తూ రుయా హాస్పిటల్ నందు ఉన్న ఎం.ఎన్.ఓ.లు, దయాసాగర్, రాజేష్ ,పాండు, దుర్వాసన వెదజల్లుతున్న వాటిని లెక్కచేయకుండా ఆ అనాధ శవాలకు వారు సేవలందిస్తున్నారు.

# ఈగో ను విడనాడి హృదయాలను తెరవాలి

## సబ్బవరం లో వేడుకగా క్రిస్మస్ సంబరాలు



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 03:** సబ్బవరం కల్వరి అపోస్తులు చర్చి నందు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని దైవ సందేశాన్ని భక్తులకు చెప్పారు. ఆయన మాట్లాడుతూ ప్రతి క్రైస్తవుడు వారి 'ఈగో 'ని విడిచి పెట్టాలని, ఎవరైతే హృదయాంతరంగాలలో దేవుని వాక్యాన్ని నాటుతారో వారిని దేవుడు ఆశీర్వదిస్తాడని, ఈ లోకంలో అందరూ అటువంటి జీవితాన్ని అలవర్చుకొని, క్రీస్తు మార్గంలో నడవాలని కోరారు. అనంతరం దైవ సేవకులకు నూతన వస్త్రాలు బహకరించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిషప్ ఎం జాన్ పాల్ అధ్యక్షత వహించారు . ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఎం ఏ అనిల్ పాల్, బిషప్స్ దయాసిస్, ట్రెజరర్ బిషప్ గంజి ఎజ్రా, బిషప్ జార్జి పాపఫ , రెవరెండ్ కె పీటర్ ,రెవరెండ్ ఎం సుధీర్ , రెవరెండ్ ఏ శ్యామ్, కే.భాస్కర్ , బి. రాధాకృష్ణ , జిల్లెల్ల అనిల్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## 6న కచపి ఆడిటోరియంలో
# అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 03:** పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని తిరుపతి కార్యాలయం సమీపంలో ఉన్న కత్తిపీ ఆడిటోరియంలో ఆరో తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నామని మాజీ మంత్రి డాక్టర్ అంబేద్కర్ మహాత్మ పూలే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పరసారత్నం తెలిపారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలో సవరణ చేసిన మహా మేధావి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు అంబేద్కర్ బలహీనవర్గాల ప్రజలకు ఉచిత విద్య వైద్యం ఆర్థిక సామాజిక రంగాలలో ముందడుగు వేసేందుకు రాజ్యాంగ సవరణ చేశారని ఆయన పేర్కొన్నారు. ఈనాడు ఎంతోమంది దళితులు ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ అణగారిన జీవితాలలో ఆచార్య జ్యోతిని వెలిగించుకున్నారని తెలిపారు. సత్య పి ఆడిటోరియంలో జరిగే వర్ధంతి కార్యక్రమానికి తిరుపతి శాసనసభ్యులు శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరు కాలు ఉన్నారని అలాగే వివిధ ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అద్దంకి దయాకర్ మస్తానమ్మ దుర్గమ్మ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు సుబ్బారావు తదితరులు హాజరుకాను నటి తెలిపారు. ఈ విలేకరుల సమావేశం లో కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో కమలాపురానికి అవార్డు రావాలి

## ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి






కమలాపురం**కదిలించే వార్త డిసెంబర్ 03:** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో కమలాపురం మండలం రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్ రెడ్డి తెలిపారు బుధవారం మండల సర్వసభ సమావేశం ఎంపీడీవో సభ భవనం ఎంపీపీ గండి భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధికారులు ఏ విధంగా పని చేస్తున్నారో రివ్యూ చేసి మండల సమస్యలు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఏ పంచాయతీలో నైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతుకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు నియోజకవర్గంలో దాదాపు 25 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో దాన పంపిణీ చేశామని అన్నారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని అధికారులు అందరూ కూడా రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి పని చేయాలన్నారు కమలాపురం మండలం స్వచ్ఛత ఈ సేవలో రాష్ట్రస్థాయిలో అవార్డు పొందాలనే విధంగా ప్రతి అధికారి పనిచేయాలన్నారు చాలామంది ప్రజలు అవగాహన లోకం లోపంతో గ్రామీణ ప్రాంతాలలో చెత్తను బయట ప్రజాశక్తి వేస్తున్నారని దానివలన వారికే నష్టం వాటిల్లు తన విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా అధికారులు వివరించాలన్నారు ప్రతి గ్రామంలో శుభ్రత పరిశుభ్రత అనే కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుభ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు.అంతకుముందు మండల పరిధిలోని పందిళ్ళ పల్లె గ్రామంలో రైతులకు 50 శాతం రాయితీతో అందించే పశు దానాను పాడి రైతులకు అధికారులతో కలిసి పంపిణీ చేసారు. ఈ సర్వసభ్య సమావేశంలో మండల అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ సౌత్ ఇండియా - ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయకండి

**వైజాగ్ స్టీల్ ప్లాంట్ - రైల్వే దోపిడీని అరికట్టండి**

**సేవ్ సౌత్ ఇండియా ఉద్యమ కారులు, మాజీ శ్రీకాళహస్తి దేవస్థానం సభ్యురాలు జంగాలపల్లి అన్నపూర్ణమ్మ ప్రభాకర్ రెడ్డి**




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 03:** మోడీ ప్రధానమంత్రి అయ్యాక దక్షిణలు భారతదేశం యొక్క సంపద మొత్తం ఉత్తర భారతదేశానికి తరలించి పోతున్నారని ఇక్కడ నిరోధక సంపద మొత్తం ఉత్తర భారతదేశానికి తరలించి పోతున్నారని ఇక్కడ నిరుద్యోగ సమస్య తీవ్రతరంగా ఉందని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారులకు వచ్చిన మోడీ ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి సాధించలేదని సేవ్ సౌత్ ఇండియా ఉద్యమకారులు బెంగాల్పల్లి అన్నపూర్ణమ్మ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారంఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. దక్షిణ భారతదేశంలోని ఆదాయంతో కూడా ఆదానే అంబానీలకు దోచుపెడుతున్నారని విమర్శించారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలల్లో ఆయన 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలల్లో అరవై లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి సాధిస్తే బిజెపి 10 సంవత్సరాల కాలంలో 240 లక్షల కోట్ల రూపాయలు దోచుకుని దేశాన్ని అప్పులు పాలు చేసిందని ఆమె మండిపడ్డారు. దేశంలోని మేధావులు దేశభక్తులు తెలుగు దేశంలోని మేధావులు దేశభక్తులు తిరగ పడాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం.



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 03:** అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం 2025 డిసెంబర్ 3 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల ప్రకారం, గౌరవ జిల్లా కలెక్టర్,అనంతపురం వారి ఆధ్వర్యంలో ఈరోజు అనగా 03-12-2025 వ తేదీన రుసా హాల్, డిగ్రీ కళాశాల, అనంతపురం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సచిన్ రహర్ ముఖ్య అతిధిగా విచ్చేసి విభిన్న ప్రతిభా వంతులు ఎందులోను తీసిపోరని, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలు జరుగుతున్నాయాని తెలిపారు, అలాగే ఈ కార్యక్రమంలో శ్రీ రాజశేఖర్, సెక్రటరీ, న్యాయ సేవా సదన్ వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులకు ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నాము అని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మలోల వికలాంగులకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో విభిన్న ప్రతిభా వంతులకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేశామన్నారు. వీరిలో ఎంతో శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని తెలిపారు. ఇందుములంగా జి. అర్చన ప్రతి జిల్లా కార్యాలయంలో గ్రీవెన్స్ అధికారి వారిని నియమించామని తెలిపారు, ఉమ్మడి అనంతపురము జిల్లా వాసి అయిన కుమారి దీపికా ఆధ్వర్యంలో మొదటి అంధ మహిళలల టి - 20 క్రికెట్ ప్రపంచ కప్ ను గెలిచి మన ఉమ్మడి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని తెలిపారు. అలాగే సంఘాల నాయకులు వారికి రావాల్సిన రిజర్వేషన్ల గురించి అధికారుల ముందు చెప్పి వాటిని అమలు చేసే దిశగా చేయాలని కోరియున్నారు. మాకు ఇవ్వవలసిన రిజర్వేషన్ తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చదువుతున్న దివ్యాంగులకు ల్యాప్ టాప్ లు మరియు ఆటల పోటీల నందు గెలుపొందిన దివ్యాంగ విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు మరియు వారిచే ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి జి. అర్చన, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అనంతపురం జిల్లా, శ్రీమతి శైలజ గారు, ప్రాజెక్టు డైరెక్టర్, , శ్రీమతి అరుణ కుమారి, మహిళ శిశు సంక్షేమ శాఖ, శ్రీమతి విశ్వ జ్యోతి , ప్రాజెక్టు డైరెక్టర్, , శ్రీ రఫీ, డైరెక్టర్, సీనియర్ న్యాయవాది శ్రీ హరి కుమార్, , ట్రేడ్ స్కూల్స్ నిర్వాహకులు మరియు విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ సిబ్బంది మరియు విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఇట్లు,
సహాయ సంచాలకులు,
విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,అనంతపురం జిల్లా.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో స్పార్క్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం




అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 03:** అనంతపురం నగరం, జేఎన్టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ -% అనంతపురం ఆధ్వర్యంలో (స్పార్క్) మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్న యువత, సైన్స్ మరియు ఇంజనీరింగ్ విద్యార్థులు, ఔత్సాహిక అంకురార్పణలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు నూతన ఆలోచనల అభివృద్ధి, స్టార్టప్ స్థాపన దిశగా మార్గదర్శకత అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ వైస్ చాన్స్‌లర్ డా. హెచ్.సుదర్శన్ రావు, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఐసి జిఎం శ్రీనివాస్ యాదవ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి, ఎస్కేయు ఏఐసి ప్రతినిధి చంద్రమౌళి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిబ్బంది హాజరయ్యారు. అతిథులు తమ ప్రసంగాల్లో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్, కొత్త వ్యాపారాల్లో అవకాశాలు, సాంకేతికత ప్రాధాన్యం వంటి అంశాలపై పాల్గొనేవారికి విలువైన సూచనలు అందించారు. యువత సృజనాత్మక ఆలోచనలను స్టార్టప్‌లుగా మలచేందుకు ప్రోత్సాహం అందిస్తూ భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నిర్వాహకులు మాట్లాడుతూ, స్పార్క్ కార్యక్రమం ద్వారా ప్రాంతీయ యువతలో సృజనాత్మక ఆలోచనల పట్ల ఆసక్తి పెంపొందుతుందని, స్టార్టప్ రంగంలో వీరికి మార్గదర్శకత అందించడంలో ఈ వేదిక కీలక భూమిక పోషిస్తోందని పేర్కొన్నారు.

## వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా మల్లికార్జున నియామకం



చిలమత్తూరు,**కదిలించే వార్త డిసెంబర్ 03:** చిలమత్తూరు గ్రామానికి చెందిన ఎన్. మల్లికార్జునను వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా నియమించినట్లు సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ,వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులుకి తనకు మద్దతు ఇచ్చిన వాల్మీకి సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు వాల్మీకి,బోయా వర్గాల అభివృద్ధి కోసం,అలాగే ఎస్టి సాధన కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వాల్మీకి కులస్తుల సామాజిక%-%ఆర్థిక పురోగతికి సమర్థవంతంగా పని చేస్తానని అయన తెలిపారు.

## జిల్లాలో సర్వే సరిహద్దుల నిమిత్తం అందే ఎఫ్ లైన్ దరఖాస్తులను నాణ్యతతో వేగంగా పరిష్కరించాలి



ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్


పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 03:** జిల్లాలో భూముల సర్వే సరిహద్దు నిర్ధారణ నిమిత్తం అందే ఎఫ్ లైన్ దరఖాస్తులను నాణ్యతతో వేగంగా పరిష్కరించి ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో... భూమి సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు అందిన ఎఫ్ లైన్ దరఖాస్తుల పరిష్కారం పై మండల సర్వేయర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా నవంబర్ మాసంలో సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు 175 దరఖాస్తులు అందాయని, వాటిలో కొన్ని ఆమోదించగా, నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని తిరస్కరించడం జరిగిందన్నారు. ఇంకనూ మిగిలిన వాటిని ఎస్ఎల్ఏ పరిధిలోపు పరిష్కరించాలని సూచించారు. సర్వే సరిహద్దు నిర్ధారణ నిమిత్తం అందిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత కాల పరిమితిలోగా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతగా వేగంగా పరిష్కరించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా లేని వాటి గురించి సంబంధిత దరఖాస్తుదారులకు విపులంగా వివరించి చెప్పాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు సర్వీస్ డెలివరీని అత్యంత నాణ్యత ప్రమాణాలతో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. మండల సర్వేయర్లు డిప్యూటీ సర్వేయర్ల పరిధిలో లేని ఏవేని సమస్యలు ఎదురైనప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం పొందాలని సూచించారు. దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, సర్వే శాఖ ఏడి విజయశాంతి, మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య పరీక్షలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన ఎస్వీ వైద్య కళాశాల



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 03:** ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో గత నెలలో జరిగిన పీజీ వైద్య విద్య పరీక్షలలో వివిధ విభాగాలకు చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో మార్కులు, వివిధ విభాగాలు ముందంజలో నిలబడడం చాలా శుభ పరిణామమని ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా .పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు, వివిధ విభాగ అధిపతులకు, వైద్య అధ్యాపకులకు, వైద్య సిబ్బందికి, శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మొదటి ర్యాంకులో ఉత్తీర్ణులైన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు దేశములో ఎక్కడైనా పేదలకు మెరుగైన వైద్యం అందించటంలో ముందుంటారని పేర్కొన్నారు పేర్కొన్నారుఈ వైద్య విద్యార్థుల వలన ఎస్ వి వైద్య కళాశాల ఉత్తమమైన వైద్య విద్యను అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన వైద్య విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు అక్టోబర్ 2025లో జరిగిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేట్ పరీక్షలలో విశ్వవిద్యాలయంలో అత్యధిక మార్కులు సాధించిన విభాగాలు ఈ క్రింది విధంగా తెలియపరిచారు










Psychiatry : State 1st : Dr. Suhani











**బయోకెమిస్ట్రీ విభాగం :**

రాష్ట్రం 1వ స్థానం: డాక్టర్ స్నేహ 2వ స్థానం: డాక్టర్ మౌనికా ఫార్మకాలజీ విభాగం రాష్ట్రం 1వ స్థానం: డాక్టర్ ఎం.శ్రీలక్ష్మి ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం:

రాష్ట్రం 1వ స్థానం: డాక్టర్ జనని 5వ స్థానం: డాక్టర్ అరవింద్ సైకియాట్రీ విభాగం రాష్ట్రం 1వ స్థానం: డాక్టర్ సుహాని పీడియాట్రిక్స్ విభాగంరాష్ట్రం 1వ స్థానం: డాక్టర్ కె.ఎస్.పవిత్ర రాష్ట్రం 2వ స్థానం: డాక్టర్ శరణ్య మురుగేషన్ నేత్ర వైద్యం విభాగం: రాష్ట్రం 1వ స్థానం: డాక్టర్ బి.శ్రావణి ఈ సందర్భంగా పీజీ వైద్య విద్యార్థులను అవార్డులతో సత్కరించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ ఏ.ఎస్.కిరీటి, డాక్టర్ భారతి ఫార్మ కాలేజీ విభాగాధిపతి, డాక్టర్ లక్ష్మి ప్రొఫెసర్, వైద్య విద్యార్థులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం మరింత మెరుగు పడాలి

**గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలి.. గ్రీవెన్స్ ఫిర్యాదులను అర్ధరహితంగా పరిష్కరించరాదు..**

**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టారు..**

**ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలి..**

**రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..**




అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 03:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని మరింత మెరుగు పరచాలని రాష్ట్ర ఆర్థిక %ఢ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, కేఆర్సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, డిఎస్పీ మహబూబ్ భాష, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జడ్పి డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, డిపిఓ నాగరాజునాయుడు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కోసం తీసుకుంటున్న చర్యలు, వచ్చిన అర్జీల వివరాలు, పరిష్కారం చేసిన అర్జీలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా వివరించారు. పీజీఆర్ఎస్ కు వచ్చిన అర్జీదారుడి అర్జీని కంప్యూటర్ పెట్టుకొని వారు ఏ సమస్య మీద వచ్చారు అనేది వివరించి, అనంతరం గ్రీవెన్స్ నమోదు చేసుకుని అర్జీలు తీసుకుంటున్నామని, పిజిఆర్ఎస్ కోసం కలెక్టరేట్ లో కౌంటర్లు ఏర్పాటు చేసి అర్జీలను స్వీకరిస్తున్నామని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా యాదృచ్ఛికంగా పలు పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ తనిఖీ చేసి.. ఫోన్ ద్వారా అర్జీదారులతో మాట్లాడారు. మీ అర్జీకి సరైన పరిష్కారం చూపారా, మీరు సంతృప్తిగా ఉన్నారా అంటూ ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ఇంప్రూవ్ అయితేనే ప్రభుత్వ ఇమేజ్ పెరుగుతుందన్నారు. గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీవెన్స్ ఫిర్యాదులను అర్ధరహితంగా పరిష్కరించరాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ సిస్టం) కార్యక్రమం గురించి అందరికీ అర్థం కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అర్జీదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్ ప్రతి వారం సమీక్ష నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన గ్రీవెన్స్ పరిష్కారం కాకపోతే చెడ్డ పేరు వస్తుందని, కింది వారికి అర్జీల పరిష్కారంలో ఉన్న సీరియస్ నెస్ అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. ప్రభుత్వంపై నమ్మకం పోకుండా అర్జీల పరిష్కారం నాణ్యతగా జరగాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కరించాక ఆడిట్ చేయాలని, ఆడిట్ అయిపోయినవి కూడా యాదృచ్ఛికంగా మంత్రి తనిఖీ చేశారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించాలని, పరిధిలో పరిష్కారంపై ప్రత్యేక డ్రైవ్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్ని పరిష్కారం చేశారు, ఎన్ని పెండింగ్ ఉన్నాయి, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఇప్పటివరకు దాదాపు 50,000 పైగా అర్జీలు రాగా.. అందులో 35,000 దాకా పరిష్కారం చేసాం.. : ప్రెస్ మీట్ లో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.. అధికారులతో సమీక్ష అనంతరం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు సంబంధిత అధికారులకు, జిల్లా యంత్రాంగానికి, రాజకీయ వ్యవస్థకు వస్తున్నటువంటి ఫిర్యాదుల మీద, ఫిర్యాదులని పరిష్కారం చేయడానికి ఏ రకమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు అనే దాని మీద ఈరోజు సుదీర్ఘంగా అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజా సమస్యల పరిష్కార వేదికని సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పి ప్రజల్ని కోరడం జరిగిందని, దాని మీద ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వివిధ స్థాయిల్లో అర్జీలు, దరఖాస్తులు ఇవ్వడం జరుగుతోందన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో ఏ రకంగా పరిష్కారం చేస్తున్నారు అనేదానిపై సమీక్ష ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు పిజిఆర్ఎస్ ద్వారా దాదాపు 50,000 పైగా అర్జీలు రావడం జరిగిందని, అందులో 35,000 దాకా ఇప్పటికీ పరిష్కారం చేశామన్నారు. ఈ వ్యవస్థలో ఇంకా ఇంప్రూవ్ చేయాల్సింది చాలా ఉందని, కొన్ని పరిష్కారం అయినవి, పరిష్కారం కానటువంటివి కూడా అయినట్టుగా చూపించడం లాంటివి జరుగుతా ఉంటే, ముఖ్యమంత్రి గారు మూడు అంచెల వ్యవస్థని, నాలుగు అంచెల వ్యవస్థని ఏర్పాటు చేద్దాం అనే దానిపై ఇప్పటికీ చెక్ పెట్టారన్నారు. ఏదైనా ఒక అధికారి, తనకు వచ్చినటువంటి ఫిర్యాదుని పరిష్కరించబడిందని కారణాలు చెప్పి క్లోజ్ చేస్తే, జిల్లాలో ఉన్నటువంటి ప్రీ ఆడిట్ టీం దగ్గర నుంచి, కాల్ సెంటర్ దగ్గర నుంచి ప్రతి ఫిర్యాదు మీద ఫిర్యాదుదారుడికి ఫోన్ వెళ్తుందని, ఆ సమస్య పరిష్కారం చేయబడిందా లేదా అనేటువంటిది కనుక్కోవడం జరుగుతుందని, ఆ సమస్య పరిష్కారం చేయబడలేదని అంటే, దాన్ని తిరిగి అదే పరిష్కారాన్ని ఓపెన్ చేసి ఆ అధికారికి కూడా దాన్ని ఫార్వర్డ్ చేయడం జరుగుతుందన్నారు. అర్థరహితంగా పరిష్కరించిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నా కూడా, ఒకేసారి ఇట్లా చేయడం కన్నా ఒకటికి రెండుసార్లు చెప్పి పని చేయించాలనేటువంటి ఉద్దేశంతో దాని మీద ఒత్తిడి పెట్టి డ్రైవ్ చేయడం జరుగుతోందన్నారు. ఈరోజు సమీక్ష చేసినప్పుడు కొన్ని కొన్ని లోపాలు కూడా గుర్తించామన్నారు. ఒక స్థాయిలో ఇచ్చిన అర్జీ, అతని స్థాయి ఉన్నంత మేరకు పరిష్కారం చేసి అతను క్లోజ్ చేసినప్పుడు సమస్య పరిష్కారం కాలేదు కానీ అతని బాధ్యత తీరిపోయిందని చెబుతున్నారన్నారు. మనకున్నటువంటి సాఫ్ట్వేర్ లో ఇప్పటిదాకా దాన్ని అక్కడికే క్లోజర్ చూపించి, మీరు పై అధికారిని కలవండి అని చెప్పేసేవారని, అలా కాకుండా మార్పులు చేయాలని చెప్పామన్నారు. ఒక ఫిర్యాదుదారుడికి ఖచ్చితంగా ఒక రెస్పాన్సిబుల్ పర్సన్ ఇప్పుడు ఫిక్స్ అవుతాడన్నారు. సాధ్యమైనంత మేరకు సమస్యను పరిష్కారం చేయాలన్నారు. ఎక్కువగా సమస్యలు రెవెన్యూ, పోలీస్ మీద వస్తున్నాయని, 50 శాతం దాకా ఈ రెండు వ్యవస్థల్లోనూ అర్జీలు వస్తున్నాయని, మరింత లోతుగా అవగాహన చేసుకోవడం కోసం సమీక్ష నిర్వహించామని, దీనిపై జిల్లా కలెక్టర్ ని సమీక్ష చేయమని చెప్పామని, మేము కూడా ఎప్పుడు అవకాశం కుదిరితే అప్పుడు దాని మీద రివ్యూలు చేసి, గ్రీవెన్స్ పరిష్కారాన్ని పెంచాలనుకుంటున్నామన్నారు. గ్రీవెన్స్ పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, వాటి పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో టాప్ ప్రయారిటీ గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం మీద కూడా దృష్టి పెట్టడం జరుగుతుందని, ప్రతి అర్జీని కూడా ప్రత్యేక అర్జీగానే భావించి ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం బాధ్యతతో, చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రభుత్వంపై నమ్మకంతోనే అర్జీలు వస్తున్నాయని, ప్రతి అర్జీకి పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## జిల్లాలో చేపట్టిన చిన్న, మధ్యతరహా నీటి ప్రాజెక్టులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లాలో భూగర్భ జలాలు పెరిగేందుకు ఇరిగేషన్, భూగర్భజల శాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్**



పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 03:** జిల్లాలో చేపట్టిన చిన్న, మధ్యతరహా నీటి ప్రాజెక్టులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చిన్న నీటిపారుదల మరియు హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో... చిన్న నీటిపారుదల మరియు హెచ్ఎంఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో పిపిటి ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యంత వర్షాభావం ఎదుర్కొంటున్న శ్రీ సత్య సాయి జిల్లాలో చేపట్టిన నీటి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవడం ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నీటి ప్రాజెక్టుల పనులను త్వరితగతిని పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ మేరకు జిల్లాలో చిన్న మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు, ప్రస్తుతం ఎన్ని నీటి ట్యాంకులలో నీరు ఉంది, భవిష్యత్తులో ఇంకను ఎన్ని ట్యాంకులలో నీరు నింపాల్సి ఉంది, ఎన్ని పనులు చేపట్టారు, హెచ్ఎంఎస్ ద్వారా ఇప్పటివరకు ఎన్ని చెరువులకు నీరు ఇచ్చారు ఎంత నీరు వచ్చింది, చేపట్టిన పనులు ప్రగతి తదితరాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న 1186 చిన్న నీటి ట్యాంకులలో ఎన్ని ట్యాంకులలో ఎన్ని టీఎంసీల నీరు ఉంది, ఇంకెన్ని చెరువులలో నీరు నింపాల్సి ఉందని కలెక్టర్ ప్రశ్నించగా.. చిన్న నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ.. 1186 చిన్న నీటి చెరువుల సామర్థ్యం 15.32 టీఎంసీలని, ఇందులో 680 చెరువులలో మొత్తంగా 5.702 టీఎంసీల నీరు ఉందని వివరించారు. ఇందులో వంద శాతం 160 చెరువులు, 75 శాతం 62, 50 శాతం 160, 25 శాతం 298 చెరువులలో నీరు ఉందన్నారు. భవిష్యత్తులో మిగిలిన 506 చెరువులలో నీటిని నింపడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యతరహ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి ముదిగుబ్బ మండలంలోని యోగివేమన ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యం మేరకు 0.8 టీఎంసీ నీరు ఉందని, రామగిరి మండలం అప్పర్ పెన్నార్ ప్రాజెక్టులో 0.01 టీఎంసీ నీరు ఉన్నట్లు వివరించారు. రూ.3.39 కోట్ల ఖర్చుతో 198 చెరువులకు సంబంధించిన పనులు చేపట్టగా, ఇందులో 85 పనులను నీటి సంఘాల సంస్థలకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. చేపట్టిన 198 పనులలో 31 పూర్తి చేశారని, ఏడు ప్రగతిలో ఉన్నాయన్నారు, మిగిలినవి టెండర్ దశలో ఉన్నట్లు వివరించారు. అలాగే ప్రధానమంత్రి కృషి సంచాయ యోజన కింద మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్నిర్మాణం కొరకు కేంద్రం 60 శాతం, 40 శాతం రాష్ట్రం వాటా నిధులతో అవసరమైన పనులు చేపట్టుటకు సమగ్ర ప్రతిపాదనలను తయారు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా 239 చెరువులు కుంటల మరమ్మత్తులలో భాగంగా రూ.209.40 కోట్లతో సమగ్ర ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు కూడా వివరించారు. సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ రాజస్వరూప్ కుమార్ మాట్లాడుతూ.. హెచ్ఎంఎస్ఎస్ ద్వారా 183 చెరువులకు గాను 5.08 టీఎంసీ నీరు అవసరం అవుతుందని, ఇప్పటివరకు 60 చెరువులలో 3.10 టీఎంసీ నీరు నింపినట్లు పేర్కొన్నారు. త్వరలో 31 ట్యాంకులకు 2.2 టీఎంసీ నీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే 86 ట్యాంకులు నింపడానికి అవసరమైన 3 టీఎంసీల నీరు ఇవ్వడానికి కూడా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ నిమిత్తం చేపట్టిన పనుల ప్రగతిపై కలెక్టర్కు వివరించి, ప్రతిపాదనలు సమర్పించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో భూగర్భ జలాలు పెరిగేందుకు ఇరిగేషన్ మరియు భూగర్భజల శాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలని, చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈలు మురళి శ్రీనివాసులు, డీఈలు ప్రసాదరావు, రెడ్డప్ప, మైనర్ ఇరిగేషన్ డిఈ గంగాద్రి, సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI